


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం । 30 ఆగస్టు 2025 । ■ 14 పేజీలు


ఆలయంలోనికి వచ్చిన వరద నీరు

## బాసర జలదిగ్బంధం

- క్షణం క్షణం.. భయం భయం
- బాసర వద్ద ప్రమాదకర స్థితిలో గోదావరి
- ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్న నది..
- మునిగిన పుష్కరఘాట్లు, పరిసరాలు
- అమ్మవారి ఆలయం వరకు వరద నీరు
- మునిగిన లాడ్జీలు, దుకాణాలు
- గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి భారీ వరద
- కుభీర్ పీహెచ్‌సీని చుట్టుముట్టిన నీరు
- ఇబ్బందులు పడ్డ సిబ్బంది
- ఇళ్లలోకి భారీగా చేరిన వరద నీరు..
- పలు రైల్వే సర్వీసులు నిలిపివేత
- పలు మండలాల్లో నీట మునిగిన పంటలు
- ఎస్సారెస్పీ దిగువ తీవ్ర పంట నష్టం
- ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
- పరిశీలించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకీ షర్మిల
- 1983 తర్వాత మరోసారి వరద

ఎగువ ప్రాంతంలో ఎడతెరిపిలేని వర్షాలకు బాసర గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తోంది. ఇప్పటికే మొదటి ఘాట్ వద్ద ఉన్న పిండ ప్రదాన షెడ్డు వరదలతో మునిగి పోయింది. బాసర చరిత్రలో మొదటిసారి 1983లో వచ్చిన భారీ నుంచి అతి భారీ వర్షాల, వరదల కారణంగా గోదావరి ఘాట్లు మునిగినట్లు చెబుతుండగా అదే పరిస్థితి మళ్లీ కనిపిస్తుందని అంటున్నారు. బ్యాక్ వాటర్ కారణంగా బాసరలో పలు కాలనీలు మునిగిపోయాయి. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న లాడ్జిలు, ఇల్లులు మునిగిపోవడంతో మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, పోలీసుల సహకారంతో వరదలలో చిక్కుకున్న వారికి పాలు, పులిహోర పొట్లాలను పంపిణీ చేశారు. బాసర ఆలయ అర్చకులు గోదారమ్మకు శాంతి పూజలు నిర్వహించారు. బాసరలోని హరిహర కాటేజ్‌లో జలదిగ్బంధంలో చిక్కుకున్న రెండు కుటుంబాలకు చెందిన 11 మందిని రెవెన్యూ, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు బయటకు తీసుకువచ్చారు. వరద ముంపునకు గురైన బాసర మండలంలోని ఓనీ, కౌటా, సావర్గం, సాలాపూర్, బిద్రెల్లి, లాబ్ది, టాక్లి గ్రామాలను ఎస్పీ జానకీ షర్మిల పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తుండడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ గేట్లు తెరవడంతో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి.

*-ప్రభాత సమాచారం, ముథోల్*

వివరాలు 8లో



# మహోగ్ర గోదావరి



3

భారీ వర్షాల నేపథ్యంలో

## పకడ్బందీ చర్యలు

- ఎగువ ప్రాంతం నుంచి గడ్డెన్నవాగు ప్రాజెక్టు, బాసర గోదావరికి భారీ ఇన్‌ఫ్లో..
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు
- అందుబాటులో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు..
- ఆందోళన వద్దు ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

డీఎంహెచ్‌వోపై

## ఎమ్మెల్యే ఆగ్రహం

వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం

ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్, డీఎం హెచ్‌వోపై ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురు వారం రాత్రి ఓ గిరిజన ప్రెగ్నెన్సీ మహిళా పాయిజన్ తీసుకొని జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. అయితే ఆ మహిళకు వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించడంతో సదరు మహిళ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఫోన్ చేయడంతో ఆమె వెంటనే ఆస్పత్రికి వచ్చి వైద్యుల తీరును ఎండగట్టారు.





2

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

- పంట నష్టపోయిన రైతులకు పరిహారం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- గత ప్రభుత్వ నిర్ణయం వల్లే మాతాశిశు ఆసుపత్రికి ఈ దుస్థితి..
- ప్రజాపాలనలో ప్రజల సంక్షేమానికి కృషి
- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ

ప్రజల సంక్షేమానికి ప్రజా పాలన ద్వారా కృషి చేయడం జరుగుతుందని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నారన్నారు.



'గుర్తింపు' పోరులో

## సత్యపాల్ విజయం

- హోరాహోరీగా ఓసీసీ ఎన్నికలు..
- 33ఓట్ల తేడాతో ప్రత్యర్థిపై గెలుపు
- పట్టు నిలబెట్టుకున్న పీఎస్సాఆర్

లంబాడీలను, బంజారాలను ఎస్టీ

## జాబితా నుండి తొలగించాలి

- సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మాజీ ఎంపీ సోయం బాపు రావు, ఎమ్మెల్యే వెంకంట్రావు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీలు..



# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- ప్రజాపాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి
- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ







**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

ప్రజల సంక్షేమానికి ప్రజా పాలన ద్వారా కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి 7 లక్షల నుండి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరదల కారణంగా ప్రతి సంవత్సరం మాత శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిసారి వారి సంక్షేమం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడం బాధాకరమని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి అయిన తర్వాత మాతా శిశు ఆసుపత్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నుండి తరలిస్తున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఎయిర్ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో అవసరమైన నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యలో వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ నుండి 5.50 లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటితో పాటు జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 179 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో 30 కోట్ల రూపాయల వరకు పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందని, డిసెంబర్ 31వ తేదీన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పిడుగుపాటుకు గురై వైద్య సేవలు పొందుతున్న కోటపల్లి మండలానికి చెందిన రాజమల్లును పరామర్శించి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గడ్డం వెంకటస్వామి ట్రస్ట్ తరపున ఆసుపత్రికి కుర్చీలను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్, వేలాల గ్రామాలలో వరద నీటి కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. భారీ వర్షాలతో వరద నీటి కారణంగా నీట మునిగిన పంటల వివరాలు, సంబంధిత రైతుల వివరాలతో పూర్తి స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదికలో అర్హులైన రైతుల వివరాలు మాత్రమే ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో యూరియా, ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, కార్యచరణ ప్రకారం అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు. వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య



**భీమిని, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్‌తో కలిసి సందర్శించి వంటశాల, సామాగ్రి నిలువ చేసే ప్రదేశం, భోజనశాల, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించి విద్యార్థులతో కలిసి ఉపహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ "మీ భవిష్యత్తు నిర్మాణం మీ చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి" అని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భీమిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులైన వారందరికీ చదువు నేర్పించేందుకు వాలంటరీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 10వ తరగతి పూర్తి చేయని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదివి ఇంటర్మీడియట్ పూర్తి చేసేలాగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్, మండల విద్యాధికారి కృష్ణమూర్తి, ఫుల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎపిఎం బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గిరిజన యువత
# కోట్నాక భీంరావ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి
## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

నేటి గిరిజన యువత స్వర్గీయ మాజీ మొట్టమొదటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కోట్నాక భీంరావ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, రాజకియాల్లో రావాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలో కోట్నాక భీంరావ్ 23వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ దిపక్ తివారీ, ఎమ్మెల్యే కోవలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, తుండు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, సీనియర్ నాయకుడు అరిగేలా నాగేశ్వరరావు, పలు సంఘాల ముఖ్య నాయకులు తరలివచ్చి కోట్నాక భీంరావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గుర్తు తెలియని మహిళ
# మృతదేహం లభ్యం

**రెబ్బెన, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని నవేగాం వాగు శివారులో శనివారం గుర్తు తెలియని మహిళ వృద్ధురాలి మృతదేహాం లభ్యమైంది. జిల్లాలో మొన్న ఏకతాటిగా భారీ వరద ప్రవాహానికి మహిళా వృద్ధురాలి మృతదేహాం కొట్టుకు వచ్చి నవేగం వాగు శివారులో తుమ్మ చెట్లకు చిక్కుకొని ఉండటాన్ని స్థానిక గ్రామస్తులు గమనించి రెబ్బెన పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని గుర్తుతెలియని మృతదేహంగా గుర్తించి కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

## పోలింగ్ బూత్ ఏర్పాటు చేయకపోతే
# ఎన్నికలకు దూరంగా ఉంటాం
## ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన గ్రామస్తులు



**బోథ్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కరత్వాడ గ్రామపంచాయతీ పరిధిలోని జీడిపల్లె గ్రామస్తులు శుక్రవారం జీడిపల్లె గ్రామంలోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని జీడిపల్లె గ్రామస్తులు ఎమ్మార్వో సుభాష్ చంద్రకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. జీడిపల్లె గ్రామంలో వంద శాతం ఆదివాసి గిరిజనులు ఉన్నారు. సుమారుగా 300 వరకు ఓటర్లు ఉన్నారు. జీడిపల్లె నుండి కరత్వాడ గ్రామం ఆరు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇక్కడి నుండి కరత్వాడ వెళ్లాలంటే చాలా ఇబ్బంది అవుతుందని అన్నారు. జీడిపల్లె గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయని యెడల ఎన్నికలకు దూరంగా ఉంటామని అన్నారు. తహసిల్దార్ సానుకూలంగా స్పందించి ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధ్యాగల నారాయణ, రాజ్‌గోండ్ సేవా సమితి డివిజన్ అధ్యక్షుడు దుర్వ విశ్వేశ్వర్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.



# వర్షాల నేపథ్యంలో పకడ్బందీ చర్యలు

**లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలు అందుబాటులో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు భైంసా పట్టణంలో ముంపు ప్రాంతాలను ప్రత్యేకాధికారితో కలిసి పరిశీలించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**







**ముథోల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలకి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్‌తో కలిసి భైంసా పట్టణం లోని రావుల్‌నగర్, డబ్బాగల్లి, ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించి మాట్లాడారు. భారీ వర్షాలతో గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో అధికంగా రావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలడం జరుగుతుందని,లోతట్టు ప్రాంతాల ప్రజలకై ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని, ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే 91005 77132 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సహాయం కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. మండలంలోని దేగాం వంతెనను కలెక్టర్, ప్రత్యేక అధికారి పరిశీలించారు. వంతెన పరిసర ప్రాంతాలలో వరద పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడుతూ.. వరద నీటి ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుంటాల మండలంలోని అందకూరు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. వంతెనలు, రహదారులు నష్టాన్ని సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న చోట త్వరలోనే శాశ్వత మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపో వడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభు త్వానికి నివేదిక అందజేస్తామన్నారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఆర్అండ్‌బి.ఈ సునీల్, మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌పాల్గొన్నారు.



**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ**

## పనులు వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ప్రజా సంక్షేమం లో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కన్నెపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగం బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి జ్వర బాధితులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీరోడ్లపై విజిలెన్స్ విచారణ జరపాలి : కాంగ్రెస్ నాయకుల డిమాండ్



**ముథోల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద మార్చి వరకు పూర్తయిన సీసీరోడ్ల పనులపై విజిలెన్స్ విచారణ జరపాలని మాజీ ఎంపీపీ ఎజాజోద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముథోల్ మండలానికి ఉపాధి పథకం కింద సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి సుమారు రూ.3 కోట్ల 50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అయితే ఇందులో సుమారు రూ.50లక్షల వరకు అవినీతి చోటుచేసుకుందని వారు ఆరోపించారు. ఒకే గ్రామంలో ఉన్న సీసీరోడ్లకు క్యూబిక్ మీటర్‌కు రూ.6096, అదే గ్రామంలో మరో సీసీ రోడ్‌కు క్యూబిక్ మీటర్‌కు రూ.7060 పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు ఎంబిలో రికార్డు చేయడం జరిగిందన్నారు. ఇలా వ్యత్యాసం చేయడం వల్ల ఆ కాంట్రాక్టర్‌కు లాభం తప్ప ఏమి లేదన్నారు. నిబంధన ప్రకారం చేయాల్సిన అధికారులు ఇష్టానుసారంగా ఒకరి, ఇద్దరి చేసిన పనులకే రేట్లు పెంచడం సరికాదన్నారు. దీనిపై విచారణ జరిగేంతవరకు సీసీ రోడ్లు, డ్రైనేజీ బిల్లులను చెల్లించవద్దని వారు ప్రభుత్వాన్ని కోరారు. తప్పుడు బిల్లులు చేసిన అధికారులను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని సహించదన్నారు.ఈ బిల్లుల వ్యత్యాసంపై జిల్లా కలెక్టర్‌కు, పంచాయతీరాజ్ కమిషనర్‌కు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు. కొంతమంది నాయకులు తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి తెలిపారు. తాను పిఏసిఎస్ చైర్మన్ గా ఏడు సంవత్సరాలు, మా తల్లి సరోజన రెడ్డి గత ఐదు సంవత్సరాలు జడ్పిటిసిగా పనిచేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సహకారంతో ముథోల్ మండలాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేశామన్నారు. తమ పదవీ కాలంలో ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు రాంరెడ్డి,రాజేందర్ రెడ్డి, సాయినాథ్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, సయ్యద్ ఖాలిద్, నాయకులు రవిందర్ రెడ్డి, సమీ పాల్గొన్నారు.

# వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం

## డీఎంహెచ్‌వోపై ఎమ్మెల్యే ఆగ్రహం



**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్, డీఎంహెచ్‌వోపై ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి ఓ గిరిజన ప్రెగ్నెన్సీ మహిళా పాయిజన్ తీసుకొని జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. అయితే ఆ మహిళకు వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించడంతో సదరు మహిళ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఆ వెంటనే ఎమ్మెల్యే సూపరింటెండెంట్‌తో పాటు డీఎంహెచ్‌వో సీతారాంకు ఫోన్ చేసింది. ఇద్దరు స్పందించక పోవడంతో ఎమ్మెల్యే హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లింది. అత్యవసర పరిస్థితుల్లో రోగులు దవాఖానాకు వస్తే.. వైద్యం అందించాల్సిన డాక్టర్లు అందుబాటులో ఉండరు.. ఉన్న సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తారు..! మీరు ఓ ఎమ్మెల్యే ఫోన్ చేసినా లిఫ్ట్ చేయరని సూపరింటెండెంట్‌పై మండిపడ్డారు. ఎమ్మెల్యే ఫోన్‌నే లిఫ్ట్ చేయలేదంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని నిలదీశారు. సూపరింటెండెంట్ మాత్రం మీ ఫోన్ నంబర్ లేదని చెప్పుకొచ్చారు. 108 అంబులెన్స్‌లో డీజిల్ లేకపోవడంతో ఎమ్మెల్యే స్వయంగా డీజిల్ పోయించి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల తరలించారు.

## కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా

**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలని తెలిపారు. 51 జీవో సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని.. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇండ్ల స్థలాలు, ప్రమాదంలో మరణించిన కార్మికులకు 20 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.





## 54 అడుగుల ఎత్తయిన
# గణనాథుడినికి ఎస్పీ పూజలు

**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోనే ఎత్తైన వినాయక విగ్రహాల్లో ఒకటైన ఆదిలాబాద్ పట్టణంలోని కుమార్ జనతా మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించబడిన 54 అడుగుల ఎత్తైన గణనాథుని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దర్శించుకున్నారు. వినాయక మండపానికి వచ్చిన ఎస్పీకి మండప నిర్వాకులు మేళాతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మహాగణపతికి వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి విగ్రహ ప్రతిష్ట చరిత్రపై సభ్యులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీకి శాలువాతో సత్కరించడం జరిగింది. అటు భారీ వినాయకుని తయారు చేసిన కళాకారుడు ఊరే గణేష్ ను ఎస్పీ సత్కరించారు. కార్యక్రమంలో డిఎస్పి జీవన్ రెడ్డి, వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, మండప నిర్వాకులు తోట పరమేశ్వర్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ
# యువతకు ఉచిత శిక్షణ
### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ ప్రాంతాల గిరిజన నిరుద్యోగ యువత కొరకు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో డి. డి. యు.- జి. కె. వై. క్రింద ఉచిత శిక్షణ, హాస్టల్ వసతితో ఉద్యోగ ఇంటర్వ్యూను నిర్వహించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ) కొరకు బి. కాం. ఉత్తీర్ణులై ఉండాలని, కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ కొరకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీసింగ్ కొరకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్, సర్వీస్ కొరకు 10వ తరగతి/ ఐ. టి. ఐ. ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయసు 15- 30 సంవత్సరాల మధ్య ఉండాలని, అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారై ఉండాలని తెలిపారు. అభ్యర్థులకు 105 రోజుల పాటు ఆయా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల గిరిజన అభ్యర్థులు సెప్టెంబర్ 1వ తేదీ లోగా విద్యార్హతల ధ్రువపత్రాల నిజ ప్రతులతో పాటు ఒక జత నకలు ప్రతి, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామంలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలి



### రాజకీయ పార్టీల నేతలతో కలెక్టర్ సమీక్ష

**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు, ప్రచురణ పై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురువారం ఓటర్లు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రచురించడం జరిగినదని, జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈనెల 30వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో అభ్యంతరాలను తెలపాలని సూచించారు. అభ్యంత రాలను స్వీకరించిన ఎంపీడీవోలు పరిశీలించి తగు సవరణలు చేసి జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలెక్టర్ కు ఆమోదం కొరకు సమర్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఫణీంద్ర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ. 15 లక్షల కరెన్సీతో
# గణపతి అలంకరణ



**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంజనీపుత్ర ఎస్టేట్ 100 ఫీట్ల రోడ్డు వద్ద కొలువుదీరిన గణనాథునికి శనివారం కన్నుల పండుగగా సామూహిక కుంకుమ పూజలు నిర్వహిం చారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వేద పండితులు ముందుగా గణపతి పూజ, పుణ్యాహ వచనం, మండపారాధన, పాలు, తేనె, నెయ్యి, పంచదార, కొబ్బరి నీళ్లు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు ఒకరినొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం కోలాటాలు ఆడారు. గణనాథునికి రూ.15 లక్షల కరెన్సీ నోట్లతో అలంకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పాత పెన్షన్ సాధన సభను
# విజయవంతం చేయండి

**బెజ్జూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన పాత పెన్షన్ సాధన సభ ధర్నా కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని టీజీఇజేఏసీ జిల్లా కో చైర్మెన్ అబ్దుల్ ఖమర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో పొందుపరిచినట్లు సీపీస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. సీఎం కూడా దీనిపై హామీ ఇచ్చారన్నారు. కానీ ఇప్పటి వరకు అమలులోకి రాలేదు. ఇప్పటికే ఢిల్లీ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఝూర?ండ్, పంజాబ్ రాష్ట్రాలు పాత పెన్షన్‌ను తిరిగి అమలు చేస్తున్నాయి. తెలంగాణలో కూడా అదే విధంగా పాత పెన్షన్ వెంటనే అమలు చేయాలని మా డిమాండ్" చేశారు.





## పంటనష్టం సర్వే కోసం
# మహిళ ఏఈవో సాహసం

**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ మహిళ ఉద్యోగి వాగు దాడుతూ సాహసం చేసింది. కాగజ్ నగర్ పట్టణంలోని సార్సాలలో భారీ వరదలతో రైతులు నష్టపోయి పంటలను సర్వే చేసేందుకు మహిళా ఎఈవో దుర్గాభవాని స్థానిక రైతులతో కలిసి నడుము లోతు నీటిలో ప్రవహించే పెద్దవాగును ప్రాణాలకు తెగించి దాటి..! వెళ్లి మరీ పంటనష్టం సర్వే చేసింది. ఏ అధికారులు చేయలేని సాహసాన్ని ఒక మహిళ చేసిందని స్థానికులు ఆమెను ప్రశంసిస్తున్నారు.

## క్రీడల ద్వారా క్రమశిక్షణ,
# ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం
### మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా క్రీడా యువజన సేవల అధికారి హనుమంత రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనప కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడు, ఒలంపిక్ స్వర్ణ విజేత, హాకీ మాంత్రికుడు గా పేరుపొందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు దుర్గాప్రసాద్, పురుషోత్తమ్ నాయక్, జనార్ధన్, సంతోష్, సత్యనారాయణమూర్తి, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రామచందర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సుదాకర్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊదరి చంద్రమోహన్ పాల్గొన్నారు.



# ప్రజలతో పోలీసులు సత్సంబంధాలను పెంచుకోవాలి



### గంజాయి, గుడుంబా వాటిపై దృష్టి సారించాలి - సిరికొండ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**సిరికొండ, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సంబంధాలను మెరుగుపరుచుకుంటూ ఎలాంటి సమాచారాన్నునా క్షణాల వ్యవధిలో తెలుసుకొని శాంతిభద్రత సమస్యలు తలెత్తకుండా, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సిరికొండ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతతో పోలీస్ స్టేషన్ నిర్వహణను ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాల కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ పోలీసుల పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు.




# సంక్షేమ అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)** జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎపిఓలు, ఎపీఎంలు, హౌసింగ్, ఇంజనీరింగ్‌లతో జిల్లాలో కొనసాగుతున్న పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, వనమహోత్సవం, ఎన్నికల నిర్వహణ, పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, నిరుపేదలకు ఆర్థిక సహాయం, విద్యాసంస్థలు, వైద్య సిబ్బంది క్యాంప్ ల నిర్వహణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని పాఠశాలలు, త్రాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజనం వంటశాల లు లేని పాఠశాలలు, బాలికలు, బాలురకు ప్రత్యేక మూత్రశాలలు లేని పాఠశాలలు, చాలా రోజుల నుండి పాఠశాలలకు హాజరు కాని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారీ వర్షాల వలన పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు దెబ్బతిన్నాయని, వాటి వివరాలను వెంటనే సమర్పించాలని తెలిపారు. వనమహోత్సవం 2025 కార్యక్రమాల లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, నివాస ప్రాంతాలు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలలో పూడికతీత చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు దోమల వృద్ధిని నిరోధించేందుకు వర్షపు నీటి నిల్వలను తొలగించాలని, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, ఇల్లు నిర్మించుకోని వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాల, గురుకులంలో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి పనులు నిర్ణిత గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.



# ఎస్సారెస్పీకి పోటెత్తిన వరద

**నిర్మల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)** ఉత్తర తెలంగాణ వరప్రదాయాన్ని అయిన శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు భారీ వరద నీరు పోటెత్తింది. ఎగువ ప్రాంతమైన మహారాష్ట్ర నుంచి, జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టుల్లోకి భారీ వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1086 అడుగుల వరకు నీటి నిల్వ ఉంది. 80 టీఎంసీలకు గాను సుమారు 63 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి 4.50 లక్షల టిఎంసిల వరద నీరు వస్తుండగా 5.72 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. 39 గేట్ల ద్వారా ఐదున్నర లక్షల క్యూసెక్కుల నీటిని, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 12 వేల క్యూసెక్కుల నీటిని, ఎస్కేప్ గేట్ల ద్వారా ఎనిమిది వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టుకు భారీ వరద వచ్చి చేరుతుండడంతో సందర్శకుల తాకిడి పెరిగింది. వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుపై బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భవనాల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)** జిల్లాలో గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న వారికి చదువులు కొనసాగేందుకు భవనాల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులు, మున్సిపల్ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల సిర్పూర్ – టి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల భవనం శిథిలావస్థలో ఉన్నందున అక్కడి విద్యార్థులను ఉమ్మడి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో సత్తుపాటి చేసినందున విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆటంకం కలగకుండా కాగజ్ నగర్ పట్టణంలోని బాలాజీ నగర్ లో గల సుప్రభాత్ పాఠశాల భవనంలో పాఠశాల/కళాశాలను కొనసాగించేందుకు అవసరమైన భవన సదుపాయం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిర్పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు విద్యా అభ్యసిస్తున్నారని, వారికి సరిపడా భవన సదుపాయం, తరగతి గదులు, వంటశాల, త్రాగునీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు ఉండేలా చూసి నివేదికలు అందించాలని తెలిపారు. ఆయా ప్రాంతాలలో ఉండే అద్దె వివరాలు అందించాలని సూచించారు. కార్యక్రమం వరంగల్ జోనల్ అధికారి అరుణకుమారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే భవిష్యత్తు మీదే : ఈడీవో



**లక్ష్మణచందా, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలు కష్టపడి చదివితే భవిష్యత్తు ఎంతో బాగుంటుందని డీఈవో రామారావు అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచందా, మామడ నిర్మల్ మండలంలోని వివిధ పాఠశాలలను కేజీబీవీ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు విద్య బోధన తర్వాతల నిర్వహణపై మార్గ నిర్దేశకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా టిటిడి కల్యాణ మండపం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. టిటిడి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ గేడెం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి భారత గొప్ప హాకీ క్రీడాకారుడు మెజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ నగేష్ , కలెక్టర్ రాజర్షి షా పాల్గొని, మెజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ క్రీడా మహోత్సవం లాగిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల వలన జిల్లాలో క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చే దిశగా ముందడుగు వేస్తాయని, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు తోడ్పడతాయని , మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీ జట్లకు ఒలింపిక్స్ లో మూడు బంగారు పతకాలు అందించి దేశ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 29 న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటామని, క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొంటారని, పోటీతత్వం, సహకారం, శారీరక శ్రేయస్సు యొక్క శక్తివంతమైన జ్ఞాపకార్థం. ఈ ప్రత్యేక రోజు క్యాలెండర్‌లో మాత్రమే కాదు, హాకీ మైదానంలో అతని మాయ సామర్థ్యాలు ఒక దేశాన్ని మెల్కొల్పిన మేజర్ ధ్యాన్ చంద్ వారసత్వానికి సంతోషకరమైన వేడుక.అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థిమ్ జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'ఏక్ గంటా, ఖేల్ కే మైదాన్ మే' (ఒక గంట, ఆట స్థలంలో) అనే థీమ్తో 'ఫిట్ ఇండియా' ఉద్యమంల మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా కొనసాగనుంది. ఈ ఉద్యమం ఆగస్టు 31 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పార్థసారథి, అధికారులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తీర్చాలని ధర్నా



**నిర్మల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)** వాన కాలంలో రైతులకు అవసరమయ్యే ఎరువుల కొరతను లేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆ సంఘం నాయకులు విలాస్ ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసుకుంటున్నా అవసరం అన్న సమయంలో ఎరువులు లేకపోవడంతో పంటను కోల్పోయే ప్రమాదం ఉందని దీనివల్ల రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు అవసరమయ్య ఎరువులను సరఫరా చేయాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముఖ్య రమేష్ కార్యకర్తలు ఉన్నారు.



# స్థానిక సంస్థల ఓటరు తుది జాబితా స్పష్టంగా ఉండాలి

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితా స్పష్టంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావుతో కలిసి పంచాయతీ శాఖ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ముసాయిదా ఓటరు జాబితాపై అందిన అభ్యంతరాలను ఈ నెల 31వ తేదీన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీన మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో వార్డు, గ్రామపంచాయతీలలో ఓటర్ల మార్పుపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 30వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు, దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, 31వ తేదీన అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 16 మండలాలలో గల 306 గ్రామపంచాయతీలలో 2 వేల 680 వార్డులు ఉన్నాయని, 1 లక్ష 85 వేల 643 మంది పురుషులు, 1 లక్ష 91 వేల 11 మంది మహిళలు, 15 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు ఫేజ్ 1లో 1 వేయి 340 పోలింగ్ కేంద్రాలు, ఫేజ్ 2లో 1 వేయి 340 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముసాయిదా సిద్ధం చేయడం జరిగిందని, ఏదైనా పోలింగ్ కేంద్రం పరిధిలో 650 మంది ఓటర్ల కంటే అధికంగా ఉన్నట్లయితే సహాయ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను, దరఖాస్తులను పరిశీలించి సెప్టెంబర్ 2వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా రూపకల్పనలో అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### తుది ఓటరు జాబితా రూపకల్పనకు

## రాజకీయ పార్టీలు సహకరించాలి

### నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల నేపథ్యంలో తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ఇప్పటికే ప్రదర్శించామని తెలిపారు. ఈ జాబితాలపై అభ్యంతరాలను ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. ఆ తరువాత సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ, వార్డు వారీగా ఫోటోలతో కూడిన తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా రాజకీయ పక్షాలు సహకరించాలని, ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా గడువులోగా సమర్పించాలని సూచించారు. అభ్యంతరాలను పరిశీలించి తుది జాబితాలో సవరణలు చేయడం జరుగుతుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ రెడ్డి, ఎంఐఎం నాయకుడు మజార్, బీఆర్ఎస్ నేత రాంకిషన్ రెడ్డి, రమేష్, టీడీపీ రమేష్, వైఎస్ఆర్ సీపీ నరేష్, ఆమ్ ఆద్మీ పార్టీ హైదర్ పాల్గొన్నారు.

# విష జ్వరంతోనే విద్యార్థి మృతి

### గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేని శంకర్



**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపు లేనితనంతో విష జ్వరంతో విద్యార్థి మృతి చెందాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేని శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతాల్లో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. అభివృద్ధి చెందిన ఈ దేశంలో వైద్యం అందక విద్యార్థి మృతి పాలకులు తలవంచుకునే పరిస్థితి అని, వాతావరణ పరిస్థితులు, వర్ష ప్రభావం ఎక్కువ ఉండడం వల్ల కలుషిత నీరు, దోమలు వల్ల డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున జిల్లాలో ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి విష జ్వరాలను నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం పంగిడిమాదార ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదివే ఆత్రం అనురాగ్ వరంగల్ ఎంజీఎంలో డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడని, అనురాగ్ సోదరుడు ఆత్రం అబెడ్నిగో (3వ తరగతి) జ్వరంతో హాస్పిటల్ లో అడ్మిట్ అయి ఉన్నాడన్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్న నేపథ్యంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాతో పాటు మంచిర్యాల జిల్లాలోని అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఈ జిల్లా అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు ఇంటింటా సర్వే నిర్వహించి విష జ్వరాలు అరికట్టే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, కలిందర్ అలీ ఖాన్, రేగుంట చంద్రశేఖర్, ఇప్పకాయల లింగయ్య, జోగుల మల్లయ్య, లింగం రవి, మిరియాల రాజేశ్వర్ రావు, ముస్కే సమ్మయ్య, మిట్టపల్లి పౌలు, చాడా మహేందర్ రెడ్డి, కొత్తపల్లి మహేష్, మొగిలి లక్ష్మణ్, నర్సయ్య, రాయమల్లు పాల్గొన్నారు.




### నా భార్యను కలెక్టర్

## సీసీ కిడ్నాప్ చేసిండు

**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ సఖీ సెంటర్‌లో అడ్మినిస్ట్రేషన్‌గా పని చేస్తున్న తన భార్య మమతను కలెక్టర్ వద్ద పనిచేస్తున్న సీసీ కిడ్నాప్ చేశాడని మమత భర్త రమేష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెబ్బెనకు చెందిన మమతతో 15 ఏళ్ల క్రితం తనకు వివాహం జరిగిందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. తన భార్య గత ఐదు రోజుల నుంచి కనిపించకుండా పోయిందని.. ఇటు సఖీ సెంటర్ అధికారులు.. అటూ సీసీపై రెబ్బెన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌కు వచ్చి వెళ్లారని, కానీ మిస్సింగ్ ఉన్న తన భార్య గురించి అక్కడి అధికారులను అడిగితే పొంతనలేని సమాధానా లు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తమకు ఇద్దరు చిన్న పిల్లలున్నారని, న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. లేనిపక్షంలో తనకు ఆత్మహత్యే శరణ్యమన్నాడు.

## కేటీఆర్‌ను కలిసిన జడ్పీ

## మాజీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్

**నార్నూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఎర్రవల్లిలో శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని పలు విషయాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని, సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ గెలుపు కోసం దిశా నిర్దేశం చేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అరకొర పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ శ్రేణులున్నారు.



# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**నిర్మల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యన్.టి.ఆర్ మినీ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన సీయం కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులను అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్ చంద్ భారత క్రీడలకు చేసిన సేవలు అమోఘమని, ఆయన స్ఫూర్తితో ప్రతి క్రీడాకారుడు కృషి చేస్తే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమని అన్నారు. జిల్లాలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి క్రీడల శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్, ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మనాభ గౌడ్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ అన్నపూర్ణ గౌడ్, ట్రస్మా అధ్యక్షులు చంద్ర గౌడ్, పెటా సెక్రటరీ భోజన్న, పెటా అధ్యక్షుడు భూక్యా రమేష్, కిరణ్ కుమార్, రవి, తదితరులు క్రీడల ప్రాధాన్యాన్ని వివరించారు. జిల్లా వ్యాప్తంగా పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, క్రీడాభి మానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# వరదలు తెచ్చిన ట్రాఫిక్ కష్టాలు



## భారీ వాహనాల మలళ్లింపుతో అవస్థలు

**ఖానాపూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మున్సిపాలిటీలోని ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలోని ఖానాపూర్ -నిర్మల్ జాతీయ రహదారిపై భారీ వాహనాల రద్దీ ఉండటంతో గంటల తరబడి వాహనాలు రోడ్లపై నిలిచాయి. దీంతో ప్రజలు, వ్యాపారస్థులు ఇబ్బందులకు గురయ్యారు. భారీ వర్షాల కారణంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు నిర్మల్ -హైదరాబాద్ రోడ్డు నిలిపివేసి వాహనాలను ఖానాపూర్ మీదుగా జగిత్యాల, కరీంనగర్, హైదరాబాద్‌కు మళ్లించారు. దీంతో ఖానాపూర్ పట్టణంలో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చే భారీ కంటైనర్లు సరైన మార్గం తెలియకపోవడంతో పట్టణంలోని పలు కాలనీ గుండా వెళ్లాయి. రహదారి పొడవున వాహనాలు నిలవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తగిన చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన చౌరస్తాలో సిగ్నల్ ఏర్పాటుతోపాటు కనీసం హోంగార్డునైనా నియమించలేదని వాహనాదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



### పంట నష్టాన్ని పరిశీలించిన
## వ్యవసాయ అధికారులు

**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
గడిచిన వారం పది రోజులుగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరదల వల్ల నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేసేందుకు సంబంధించిన నివేదికలు త్వరగా అందించాలన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు బేల మండల పరిధిలోని సాంగిడి గ్రామంలో శుక్రవారం ఏఈఓ సతీష్, శివ, యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి పలువురు రైతులతో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూడాలన్న ప్రభుత్వ నిర్ణయంతో చేపట్టిన ఈ సర్వేలో నష్టంపై అధికారులు నివేదికలు తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు అందించనున్నారు. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రుపేష్ రెడ్డి మాట్లాడుతూ సాంగిడి గ్రామంలోనే కాకుండా బేల మండలంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు.

### దీర్ఘకాలిక వ్యాధుల
## నివారణకు చర్యలు



**నార్నూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలంలో దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని హెల్త్ సూపర్ వైజర్ చౌహాన్ చరణ్ దాస్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలం నాగల్ కొండ సబ్ సెంటర్ పరిధిలోని బలాన్‌పూర్ గ్రామంలో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరం ఏర్పాటుచేసి రక్త పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచించారు. వర్షాలు కురుస్తుండడంతో పరిసరాల శుభ్రతను పాటించాలని, లేనిపక్షంలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రియాంక, దినేష్, జవహార్ లాల్, కైలాస్, గోకుల్, పరమేశ్వర్, ఆశా కార్యకర్తలు సరిత, బోజ్జు బాయి తదితరులున్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**పెంబి, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ఉరి వేసుకొని ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ హనుమండ్లు ఘటన స్థలాన్ని పరిశీలించి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అందే రమేష్ (40) మానసిక స్థితి బాగాలేక శుక్రవారం ఇంటినుండి వెళ్లి గ్రామ శివారులోని ఫారెస్ట్ సమీపంలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృత్తునికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. కొడుకు శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారుట

## సీపీఎస్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి



**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సెప్టెంబర్ 1న సీపీఎస్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని ఐక్య ఉపాధ్యాయ సంఘాలు, పెన్షన్ల జేఏసీ చైర్మన్, టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మేరకు సన్నాహక సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపు మేరకు సెప్టెంబర్ ఒకటిన జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ నస్పూర్ లో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలో పాల్గొనాలని కోరారు. సన్నాహక సమావేశంలో ఉద్యోగ సంఘాల జేఏసీ కో చైర్మన్ పొన్న మల్లయ్య, శ్రీపతి బాబురావు, గండికోట వేణుగోపాల్, కమటం రామకృష్ణ, పోడేటి సంజీవ్, గిట్ల సుమిత్, రాసపల్లి రవి, రామ్మోహన్, జై కృష్ణ, శ్రవణ్ కుమార్, నరేందర్ పాల్గొన్నారు.

## ఉప్పొంగిన గోదావరి.. ముంపుకు గురైన సోన్

**సోన్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
శ్రీరామ్‌సాగర్ జలాశయం నుండి 39 గేట్ల ద్వారా ఐదు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం జరిగిన ఈ విడుదల కారణంగా సోన్ గ్రామం వద్ద నది ఉగ్రరూపం దాల్చింది. పుష్కర ఘాట్, గంగమ్మ తల్లి ఆలయం నీట మునిగిపోయాయి. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని వరి, మొక్కజొన్న, సోయాబీన్ పంటలు వరద నీటిలో మునిగిపోయాయి. ప్రజలు నది వైపు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 15 లీటర్ల గుడుంబా స్వాధీనం

**గుడిహత్నూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మచ్చాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నేరడిగొండ తాండలో కొందరు వ్యక్తులు గుడుంబా తయారు చేసి అమ్ముతున్నట్లు విశ్వాసనీయ సమాచారం రావడంతో ఎస్ఐ. శ్రీకాంత్ మరియు పోలీస్ సిబ్బంది శుక్రవారం పలు ఇళ్లల్లో దాడి నిర్వహించగా 15 లీటర్ల గుడుంబా స్వాధీన పరుచుకున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. నేరడిగొండ తండాకు చెందిన రాథోడ్ రమేష్, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ క్రిష్ణ, ఆడే లక్ష్మీ బాయి వీరి వద్ద నుండి వీరి వద్ద నుండి 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని వీరి పైకేసు నమోదు చేశామన్నారు. మండలంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా గుడుంబా తయారు చేసి అమ్మితే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.





### విద్యార్థులు చదువుతో పాటు
## క్రీడల్లో రాణించాలి

**నార్నూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు తెలుగు భాషలో పట్టు సాధించడంతోపాటు క్రీడలలో రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విట్టల్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో తెలుగు భాష, క్రీడ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష నేర్చుకుంటునే, రాష్ట్ర, జాతీయ క్రీడా పోటీలను రాణించాలని ఆకాంక్షించారు. హాకీ మాంత్రికుడు ధ్యానచంద్ క్రీడా దినోత్సవ సందర్భంగా పీడీ విశ్వనాథ్ ,తెలుగు పండితులు నిలయ, శంకర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనిత, సూరత్ సింగ్, ప్రకాష్, రాజశేఖర్, గంగ, విజయ పాల్గొన్నారు.



### జాతీయ క్రీడారంగంలో
## ధ్యాన్ చంద్ సేవలు వెలకట్టలేనివి

**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
జాతీయ క్రీడారంగంలో హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకుని జిల్లా క్రీడా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరం ఏర్పాటు చేసిన జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరై ధ్యాన్ చంద్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం గర్వించదగిన క్రీడాకారుడిగా, హాకీ క్రీడా మాంత్రికుడిగా పేరు తెచ్చుకున్న ధ్యాన్ చంద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఎంతోమంది క్రీడాకారులకు స్ఫూర్తిగా క్రీడా రంగం వైపు అడుగులు వేసేలా మార్గదర్శకుడిగా నిలిచాడని అన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

## శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల

**నార్నూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండలంలోని ఎంపల్లి గోండుగూడలో ఉన్న ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. భారీ వర్షాల కారణంగా పాఠశాల భవనం కూలిపోయే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, సంబంధిత అధికారులు వెంటనే పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.









**ముథోల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో వర్షాలు తగ్గిన గోదావరిలో వరద నీరు తగ్గకపోగా మరింత ఉధృతం కావడంతో గోదావరి తీర ప్రాంత ప్రజలు రైతులు క్షణం క్షణం భయం భయంగా జీవనం గడుపుతున్నారు. మూడు రోజులుగా గోదావరి నదిలో కి పరివాహ ప్రాంతాల నుంచి రికార్డ్ స్థాయి లో వరద నీరు వచ్చి చేరుతున్నంతో ఎస్సారెస్పీ ఎగువన ఉన్న గ్రామాల్లో వేలాది ఎకరా ల పంట నష్టం జరిగింది. అనేక గ్రాముల దరిదాపులోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.
జిల్లాలో వర్షాలు తగ్గిన, గోదావరి పరివాహ ప్రాంతాలైన మహారాష్ట్ర నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో గోదావరికి వరద పోటెత్తింది. శుక్రవారం ఉదయం బాసర వద్ద గోదావరి నది కిలోమీటర్ పొడవున వరద నీరు నిలిచిపోవడంతో బాసరలో లోతట్టు జలదిగ్భంలో చిక్కుకున్నాయి, బాసర బైంసా బ్రిడ్జితోపాటు రైల్వే బ్రిడ్జిని ఆనుకొని బాసర గోదావరి నది ప్రవహించడంతో రైల్వే రాకపోకలను నిలిపివేశారు, బాసరలోని పుష్కర ఘాట్లు రోడ్డుపై వరద నీరు చేయబడడంతో క్యాటేజ్‌ల వరకు నీరు వచ్చి చేరింది. సరస్వతినగర్ వివిధ కాలనీలు జలమయమై కావడంతో అధికారులు డాక్టర్ల సాయంతో జనాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.
బాసర లోకేశ్వరం దిల్వార్పూర్ నర్సాపూర్ కుంటల తదితర మండలాలు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ సుమారు 3000 ఎకరాలు మొక్కజొన్న సోయా పత్తి వరి పంటలు నీటిలో మునిగాయి ఎకరాలు గోదావరి నది నీటితో ముంచేత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బాసరకు సుమారు నాలుగు లక్షల 4.70 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నాంతో ఎస్సారెస్పీ 39 గేట్ల ద్వారా 5.71 లక్ష ల క్యూసెక్కుల నీటిని కిందికి బదులుతున్నా రు. మహారాష్ట్రలో కురిసిన వర్షాల వల్ల తానూర్ మండలంలోని ఐదు గ్రామాలు వరద లు చుట్టుముట్టాయి. బైంసా మండలంలోని గుండెగామలో వరద నీరు వచ్చి చేరింది.

**ఎస్సారెస్పీ దిగువన ప్రమాదకర స్థితి...**
శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి రికార్డ్ స్థాయిలో 5.71 లక్షల క్యూసెక్కులన్నిటిని 49 గేట్ల ద్వారా నదిలోకి వదలడంతో గోదావరి ఉగ్రరూపంతో ప్రవహిస్తుంది. సోన్ మండలంలోని పాక్ పట్ల మాదాపూర్ సొన్ కూచం పల్లి లక్మచంద్ర మండలంలోని తిరుపల్లి మునిపల్లి పారుపల్లి మామడ మండలంలోని ఫోన్ కాల్ కోమల్కోట్ పోతారం తదితర గ్రామాల్లో ఆనుకుని ఎస్సారెస్పీ వరద నీరు ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ గ్రామాల్లో సుమారు రెండువేల ఎకరాల వరకు వివిధ పంటల్లో వరద నీరు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మాదాపూర్ గ్రామం వద్ద స్వర్ణ నీరు తెలుసుకోవడంతో రాకపోకలను నిలిపివేశారు. ముసళ్ల సంరక్షణ కేంద్రం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామూహిక పకృతి వనం వరద నీటితో మునిగిపోయింది. సోన్ పాత బ్రిడ్జిని ఆనుకొని నీరు ప్రవహిస్తుండగా పర్యాటకులను నిలిపివేశారు. గోదావరి పర్యాయప ప్రాంతాల్లో ప్రజలు పశువులు వెళ్ళవద్దని రెవిన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఫామ్ ఆయిల్ తోటలు దెబ్బతిన్నాయి. గోదావరి పరివక ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పర్యటించి లోతట్టు ప్రాంతాల ప్రజలను ట్రాక్టర్లలలో సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**పాలు, పులిహోర పొట్లాల పంపిణీ...**
దాదాపు 40 సంవత్సరాల తర్వాత ఉగ్రరూప గోదావరి బాసరను అతలాకుతలం చేస్తుంది. ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న గోదావరి బ్యాక్‌వాటర్ ప్రస్తుతం బాసర ఆలయ పురవీధులను సైతం ముంచెత్తుతున్నాయి. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న లాడ్జీలు, ఇల్లులు మునిగిపోవడంతో మాజీ సర్పంచ్ లక్ష్మణరావు.. పోలీసుల సహకారంతో వరదల్లో చిక్కుకున్న వారికి పాలు, పులిహోర పొట్లాలను పంపిణీ చేశారు. ఆలయ పురవీధులను తాకిన గోదారమ్మను స్థానికులు కొబ్బరికాయలు కొట్టి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాసర ఆలయ అర్చకులు గోదారమ్మకు శాంతి పూజలు నిర్వహించారు.

# మహోగ్ర గోదావరి

- క్షణం క్షణం.. భయం భయం
- బాసర వద్ద ప్రమాదకర స్థితిలో గోదావరి వరద
- నీట మునిగిన పుష్కర ఘాట్లు
- రైల్వే సర్వీసులు నిలిపివేత
- అమ్మవారి ఆలయం వరకు వరద నీరు
- గోదావరికి శాంతి పూజలు చేసిన అర్చకులు
- మునిగిన లాడ్జీలు, దుకాణాలు
- పంట పొలాల్లో నిలిచిన నీరు
- 1983 తర్వాత మరోసారి వరద
- ఎస్సారెస్పీ దిగువ ప్రాంతంలో పంట నష్టం
- 8 గ్రామాలను అప్రమత్తం చేసిన అధికారులు

**వరద కాలనీలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల..**
బాసర గోదావరి బ్యాక్ వాటర్ కారణంగా ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న వరద బాధితులను ఎస్పీ జానకి షర్మిల పరామర్శించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వరదల్లో చిక్కుకున్న మొదటి అంతస్తులో సురక్షితంగా ఉన్నట్లు వరద బాధితులు షర్మిలకు తెలిపారు. వారికి కావలసిన మంచి నీరు, భోజనంను మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, మీడియా సహకారంతో అందిస్తామని తెలిపారు. వరద మరింత స్థాయికి పెరిగితే సురక్షిత ప్రాంతాలకు వారిని చేర్చడానికి ముందుగానే సమాయత్తం అయ్యామని తెలిపారు. ఆమె వెంట ఏఎస్పీ అవినాష్, సీఐ మల్లేష్, ఎస్సై శ్రీనివాస్‌లు ఉన్నారు.

గడ్డెన్న వాగుకు పోటెత్తిన వరద..

**ఐదు గేట్లు తెరిచి, దిగువకు వరద నీటి విడుదల..**
మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో నేపథ్యంలో గడ్డేన్న వాగు ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా పోటెత్తింది. శుక్రవారం ముప్పై వేల క్యూసెక్కులకు ఇన్ ఫ్లో రాగా, ఐదు వరద గేట్ల ద్వారా దిగువకు 37000 క్యూసెక్కుల నీటిని వదిలిపెట్టారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 358.70 మీటర్లు ఉండగా ప్రస్తుత నీటిమట్టం 358.65 మీటర్లుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 1.83 టీఎంసీ లుగా ఉండగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1.77 టీఎంసీలుగా ఉన్నాయి. ఇన్ ఫ్లోకు అనుగుణంగా నీటి వదిలివేత చెపడుతామని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

**కార్మికులను కాపాడిన రెస్క్యూ టీం...**
బాసర గోదావరి ఉధృతిలో రైల్వే స్టేషన్ ట్రాక్ సమీపంలో ఉన్న శివారులో ఓ అధికారి వ్యవసాయ క్షేత్రంలో చిక్కుకున్న వ్యవసాయ కార్మికులు ఇద్దరిని రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన దళం(ఎస్ డిఆర్ ఎఫ్) బృందాలు శు క్రవారం సాయంత్రం కాపాడారు. వ్యవసాయ పనుల కోసం వెల్లిన కార్మికులు సువర్ణ రాజు, బుచ్చయ్యలు వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్నారు. ప్రతిరోజు వెళ్లినట్లే పనికి వెళ్లారు. అయితే గోదావరి ఉధృతి భారీగా పెరగడంతో వెంటనే తమ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు .ఈ సమాచారం బాసర తహసీల్దార్ పవన్ చంద్ర, బాసర ఎస్సై శ్రీనివాసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలు లకు సమాచారం అందించారు.వారు వేంటనే ప్రత్యేక బోట్ ద్వారా వేళ్ళిరెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ ను బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సీఐ మల్లేష్, తహశీల్దార్ పవన్ చంద్ర దగ్గరుండి పర్యవేక్షించారు. వ్యవసాయ క్షేత్రంలో చిక్కుకున్న కార్మికుల దగ్గర కు చేరుకోని లైఫ్ జాకెట్ లను ఎస్ డిఆర్ఎఫ్ బృందం సభ్యులుఅందించారు.కార్మికులతో పాటు వారు పెంచుకున్న రెండు పెంపుడు కుక్కలను కూడా బోట్లో కూర్చోబెట్టుకొని సురక్షిత ప్రాంతాంమైన రైల్వే ట్రాక్ వరకు చేర్చారు. దీంతో బాధితులు పోలీసులకు, రెవెన్యూ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా కార్మికులను కాపాడిన ఎస్డిఆర్ఎఫ్ బృందం సభ్యులను అడిషనల్ ఎస్పి అభినందించారు.

**ఆలయ పరిసరాల వరకు వరద నీరు..**
గత మూడు రోజులుగా విస్తారంగా భారీ వర్షాలు కురియటంతో శుక్రవారం బాసర గోదావరి ఉదృతంగా ప్రవహిస్తుంది. మహారాష్ట్రలో వర్షాలు భారీగా కురవడంతో అక్కడ ఉన్న డ్యాంలు గేట్లు ఎత్తివేయడంతో బాసర గోదావరి ఉధృతితంగా ప్రవహిస్తుంది. దీంతో గోదావరి స్నానఘట్టాలు నీట మునిగి, సరస్వతి ఆలయంకు వేళ్ళే రోడ్లు,లాడ్జిలు , నివాస గృహాలు వరకు నీళ్ళు చేరాయి.దీంతో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, శుక్రవారం బాసరను సందర్శించారు. నివాస గృహాల్లో, లాడ్జిల్లో ఉన్నవారిని ప్రత్యేక బోట్ల సాయంతోసురక్షిత ప్రాంతానికి తరలించారు. సాయత్రం వరకు గోదావరి ఉదృతి ఇంకా భారిగా కొనసాగుతూనే ఉంది. ఇంత ఉదృతంగా గోదావరి ప్రవహించటం 1983 సంవత్సరంలో జరిగిందని బాసర వాసులు పేర్కొంటున్నారు. గోదావరి ఉధృతిని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, నిజాంబాద్ జిల్లా ప్రజలు గోదావరి బ్రిడ్జిపై నుండి తిలకింస్తున్నారు. దీంతో సందర్శకుల తాకిడి పెరిగింది. దీంతో బాసర ఎస్ఐ శ్రీనివాస్, పోలిస్ సిబ్బంది గోదావరి పరిసరాల కు సందర్శకులను అనుమతించడం లేదు. దూరం నుంచి గోదావరి ప్రవాహంను సందర్శకులు తిలకిస్తున్నారు. గోదావరి అటు వైపు నిజామాబాద్ రూరల్ సిఐ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలోనవిపేట్ ఎస్ఐ తిరుపతి పరిస్థితిని పర్యవేక్షించారు.















# యూరియా కోసం రైతుల ఆందోళన

**వేమనపల్లి, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

మండల రైతులు శుక్రవారం నీల్వాయి సహకార సంఘం కార్యాలయం ముందు యూరియా బస్తాల కోసం నిరసన వ్యక్తం చేశారు. మంచిర్యాల నుంచి లారీల్లో 450 యూరియా బస్తాలు సహకార సంఘం గోదాంకు వచ్చాయి. దీంతో రైతులు భారీ సంఖ్యలో చేరుకుని క్యూలైన్‌లో నిల్చున్నారు. వ్యవసాయాధికారి వీరన్న, సహకార సంఘం సభ్యుల సమక్షంలో యూరియా బస్తాలను పం పిణీ చేస్తుండగా 10 ఎకరాలు ఉన్న రైతుకు సైతం ఒక్క యూరియా బస్తా ఇవ్వడంతో రైతులు నిరసన వ్యక్తం చేశారు. 250 మందికి యూరి యా బస్తాలు అందించగా మిగిలిన 200 బస్తాలు కూడా రైతులకు పంపిణీ చేయాలని ఆందోళన చేపట్టారు. దీంతో వ్యవసాయాధికారి వీరన్న మాట్లాడుతూ మిగిలిన యూరియా బస్తాలు వేరే గ్రామంలోని రైతు లకు పంపిణీ చేయాల్సి ఉందని చెప్పారు. దీంతో రైతులు తమకే పం పిణీ చేయాలని పట్టుబట్టడంతో బస్తాలను పంపిణీ చేశారు.





## రైతులకు తప్పని
# యూరియా తిప్పలు

**తాండూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తాండూర్‌లో యూరియా కొరత కొనసాగుతోంది. రోజులు, నెలలు గడుస్తున్నా అన్నదాతలకు యూరియా మాత్రం అందడం లేదు. కొందరు రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తాండూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రానికి 14.97 మెట్రిక్ టన్నులు 333 బస్తాల యూరియా రాగా పలు గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం కార్యాలయం ముందు బారులు తీరారు. ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోకపోవడంతోనే యూరియా తిప్పలు ఏర్పడుతున్నాయని క్యూలో నిల్చున్న రైతులు, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోరు వానలు కురుస్తున్నప్పటికీ ఎరువుల కోసం పడరానిపాట్లు పడుతున్నామన్నారు. పీఏసీఎస్ సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యాలయంలో అందుబాటులో ఉన్న స్టాకును ఒక్కో రైతుకు రెండు బ్యాగులు పంపిణీ చేశామన్నారు. మళ్లీ రెండు రోజుల్లో యూరియా స్టాకు వస్తుందని సోమవారం ప్రతి రైతుకు యూరియా అందస్తామని వెల్లడించారు.

## ధ్వంసమైన కల్వర్టు పనులు
# త్వరగా చేపట్టేలా చర్యలు



**తలమడుగు, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

భారీ వర్షాల కారణంగా తలమడుగు మండలంలోని దేవపూర్, బరంపూర్ గ్రామాల మధ్య రోడ్డు కల్వర్టు పూర్తిగా తెగిపోయింది. దీనితో గ్రామాలకు రవాణా వ్యవస్థ స్తంభించింది. మాజీ జడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి శుక్రవారం తెగిపోయిన కల్వర్టును పరిశీలించి, సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా మరమ్మతులు చేపట్టేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబన్న, తిరుపతి పాల్గొన్నారు.

## నెమళ్లు, జింకల వేట..
# మరో ఇద్దరు అరెస్ట్

**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో నాలుగు నెమళ్లు, ఒక జింకను వేటాడి చంపిన కేసులో మరో ఇద్దరిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ ఎఫ్డిఓ చిన్నా విశ్వనాథ్ భూషరడ్డి తెలిపారు. ఈ కేసులో ఇదివరకు ఇద్దరిని అరెస్ట్ చేయగా, తాజాగా పరారీలో ఉన్న బోరజ్ మండలం గీమ్మ గ్రామానికి చెందిన రాథోడ్ యోగేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుండి ఒక కత్తి, నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



# ఆధ్యాత్మిక మార్గం ముఖ్యమైంది : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు శుక్రవారం రాత్రి ఉట్నూరు మండలం సాకేరా జె గ్రామంలో గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఆధ్యాత్మిక మార్గం అన్నిటికంటే ముఖ్యమైందని ఆయన అన్నారు. సాకేరా జె గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు




**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, దివ్యాంగుల కోసం ఉచిత కృత్రిమ అవయవాలు, సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఈ శిబిరం ద్వారా దివ్యాంగులకు చేయూత అందించడం సంతోషంగా ఉందని, సమగ్ర శిక్ష తెలంగాణ, అలింకో సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు సమర్పించాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఓటర్ల ముసాయిదా జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 తేదీలోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఓటర్ల జాబితా అభ్యంతరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేయడం జరిగిందని, ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 28వ తేదీన అన్ని గ్రామపంచాయతీలలో, మండల కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 30వ తేదీన అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటరు జాబితాలోని పేర్లు, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 31 వ తేదీన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2 వ తేదీన తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గ్రామీణ ఓటర్లు 3 లక్షల 53 వేల 904 మంది ఉన్నారని, 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డులు ఉన్నాయని తెలిపారు. స్థానిక సంస్థలలో అర్హత గల ఓటర్లు తమ ఓటు అవకాశాన్ని వినియోగించుకునే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.



# కాంగ్రెస్ అంటే సాంబయ్యకు చాలా ఇష్టం

**మాదారం, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

మాదారం పీఏసీఎస్ మాజీ చైర్మన్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పూజారి సాంబయ్య మృతిపట్ల మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. పూజారి సాంబయ్య మరణించడం బాధాకరం అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో సాంబయ్య పాల్గొన్నారని గుర్తుచేశారు. తాను 1999లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నిక అయినప్పటినుంచి ఒక సోదరిలాగా తనను ఆహ్వానించేవారన్నారు. సింగిల్ విండో చైర్మన్‌గా పని చేశారని తెలిపారు. కాంగ్రెస్ అంటే సాంబయ్యకు అమితమైన ఇష్టమని చెప్పారు. కొండా దంపతులు కూడా అంటే సాంబయ్యకి ఎనలేని అభిమానం అని చెప్పుకొచ్చారు. పూజారి సాంబయ్య మన అందరి మధ్యన లేకపోవడం తమకు తీరని లోటు అని మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శిగా సోమేశ్వర్



**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా సెండే సోమేశ్వర్ నూతనంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, సీనియర్ నాయకులు నాగేశ్వర్ రావ్‌లు మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వీర భద్రచారి, సీనియర్ న్యాయవాది పంచదార దీపక్ రావ్, సెండే శంకర్, రెగుంట మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పందుల దొంగతనం
# నలుగురికి రిమాండ్

**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో పందుల దొంగతనానికి పాల్పడిన నలుగురిని శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన బాణాల మహేశ్వర్ అనే వ్యక్తి 22 పందులను బొక్కలగూడ భీఫ్ మార్కెట్‌లో వదిలి వెళ్లగా, మరుసటి రోజు 6 పందులు కనిపించలేదని ఫిర్యాదు చేశారు. పోలీసులు దొంగలను పట్టుకొని 5 పందులను రికవరీ చేశారు.



## కాబోయే భార్యను పరిచయం చేసిన హీరో విశాల్..

తమిళ హీరో విశాల్ తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. తన కాబోయే భార్యను పరిచయం చేశారు. ఈరోజు కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య తన ప్రేయసి సాయి ధన్సికను నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఎప్పటిలాగే మీ అందరి ఆశీర్వాదాలు మాపై ఉండాలని కోరుకుంటున్నాను అంటూ ఎంగేజ్మెంట్ పిక్స్ షేర్ చేశారు. దీంతో అభిమానులు, సినీ తారలు విశాల్ కి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గత కొన్నాళ్లుగా రిలేషన్ షిప్ లో ఉన్న విశాల్, సాయి ధన్సిక ఈ ఏడాది మేలో తమ ప్రేమను విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే వాస్తవానికి ఈరోజు వారి పెళ్లి జరగాల్సి ఉండేది. కానీ విశాల్ జనరల్ సెక్రెటరీగా వ్యవహరిస్తున్న' నడిగర్ సంఘం' (సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్ అసోసియేషన్ ) భవన నిర్మాణ పనుల్లో బిజీగా ఉండడంతో పెళ్లి వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో విశాల్ ఈ భవనం పూర్తయిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని ప్రకటించారు. త్వరలోనే తన పెళ్లి తేదీని ప్రకటించనున్నారు విశాల్. ఇదిలా ఉంటే విశాల్ కాబోయే భార్య సాయి ధన్సిక కూడా ఇండస్ట్రీకి చెందిన అమ్మాయే. జూనియర్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన సాయి ధన్సిక తన నటన నైపుణ్యంతో లీడ్ హీరోయిన్ గా నటించే అవకాశాలు దక్కించుకుంది. రజినీకాంత్ కబాలి సినిమాలో హీరో కూతురిగా అలరించింది. ఆ తర్వాత షికారు, అంతిమ తీర్పు, దక్షిణ వంటి వంటి టాలీవుడ్ చిత్రాల్లో హీరోయిన్ గా నటించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ తమిళ్ సినిమాలతో బిజీగా ఉంది.



## 'బలగం' వేణుకు హీరో దొరుకుతలేడు!

వేణు యెల్దండి.. 'బలగం' సినిమాతో ఈ పేరు ఇండస్ట్రీలో మారుమోగింది. మానవ సంబంధాలు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, జాతీయ స్థాయిలో ఈ సినిమాకు రివార్డులు, అవార్డులు లభించాయి. ఒక కమెడియన్ గా కెరీర్ మొదలు పెట్టిన వేణు దర్శకుడిగా తొలి ప్రయత్నంలోనే ఇంతటి విజయాన్ని సాధించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. దీంతో వేణు వరుస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోతారని అంతా అనుకున్నారు. కానీ, ఊహించని విధంగా వేణు తన నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం హీరో దొరకక ఇబ్బందులు పడుతున్నారని సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వేణు 'బలగం' తర్వాత దిల్ రాజుతో కలిసి 'ఎల్లమ్మ 'సినిమా అనౌన్స్ చేయగా.. ఇది ఇంకా చర్చల దశలోనే ఉంది. ఈ సినిమా అనౌన్స్ చేసి ఏడాది అవుతున్న ఇంకా హీరో ఫైనల్ కాలేదు. మొదటగా ఈ సినిమాలో హీరోగా నితిన్ ని ఎంపిక చేశారు. కానీ, ఈ మధ్య వరుస పరాజయాల రావడంతో .. నితిన్ స్క్రిప్ట్ సెలెక్షన్ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారట. ఈ క్రమంలో 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని తెలుస్తోంది. అయితే 'ఎల్లమ్మ' కథ, పాత్ర స్వభావం పూర్తిగా కమర్షియల్ ఫార్మాట్ కి దూరంగా .. వాస్తవికతకు దగ్గరగా ఉంటుందట. అందుకే నితిన్ తప్పుకున్నారని టాక్. నితిన్ తప్పుకున్న తర్వాత వేణు చాలా మంది స్థాయి హీరోలను కూడా సంప్రదించారట. కానీ, ఎవరూ ముందుకు రాలేదట. అయితే ఇప్పటివరకు తమను కమర్షియల్ హీరోలుగా చూసిన ప్రేక్షకులు.. అందుకు భిన్నమైన పాత్రలో తమను యాక్సెప్ట్ చేస్తారా? అనే ఆలోచనతో హీరోలెవరూ రిస్క్ తీసుకోవడంలేదని వార్తలు వస్తున్నాయి.



## 'పెద్ది' లో చరణ్‌కు తల్లిగా స్వాసిక.. ?

తెలుగు, తమిళం, మలయాళం చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు నటి స్వాసిక. ఇటీవలే నితిన్ తమ్ముడు సినిమాలో 'గుత్తి' అనే మాస్ క్యారెక్టర్ లో ఆకట్టుకుంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ గురించి మాట్లాడుతూ.. ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. 31 ఏళ్ళ వయసున్న ఈ బ్యూటీకి 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్‌కు తల్లి పాత్ర పోషించడానికి అవకాశం వచ్చినట్లు తెలిపింది. అయితే చరణ్ కి ఆమెకు మధ్య చాలా తక్కువ ఏజ్ గ్యాప్ ఉండడంతో ఆఫర్ ని వద్దనుకున్నారట. గతంలో కూడా తనకు చాలా సార్లు తల్లి పాత్రల ఆఫర్లు వచ్చాయని, కానీ రామ్ చరణ్‌కు తల్లి పాత్ర పోషించాలనే ఆఫర్ మాత్రం తనను ఆశ్చర్యపరిచిందని తెలిపారు. ఇదిలా ఉంటే.. యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టిన స్వాసిక.. ఆ తర్వాత బుల్లితెర సీరియల్స్ ద్వారా ప్రేక్షకులకు దగ్గరైంది. 'చింతవిష్టయాయ సీత', 'సీత' వంటి మలయాళ సీరియల్స్ ఆమెకు భారీ పాపులారిటీ తెచ్చిపెట్టాయి. అలా వెండితెర వైపు కూడా అడుగులు వేసింది. తమిళ్ సినిమా 'వైగై' నటన కెరీర్ ని ప్రారంభించింది. ఆ తర్వాత తమిళ్, మలయాళం, తెలుగు చిత్రాలతో ఫుల్ బిజీ అయిపోయింది. మెరిసింది. ఈ ఏడాది స్వాసిక మలయాళంలో 'రండమ్ యమమ్', తమిళంలో 'రెట్రో', తెలుగులో 'తమ్ముడు' సినిమాల్లో మెరిసింది. సినిమాలతో పాటు మరోవైపు సీరియల్స్ లో కూడా నటిస్తుంది. కేరళలోని ఎర్నాకులం జిల్లాకు చెందిన స్వాసిక అసలు పేరు పూజ విజయ్ కాగా, తన స్క్రీన్ నేమ్ స్వాసికతో బాగా పాపులర్ అయ్యారు.



## స్లీవ్ లెస్ టాప్ లో ప్రగ్య అందాల జాతర..



నటి ప్రగ్య మరోసారి నెట్టింట గ్లామరస్ ఫొటో షూట్ తో రెచ్చిపోయింది. ట్రౌజర్ విత్ స్లీవ్ లెస్ టాప్ లో ఈ బ్యూటీ ఫోజులు కుర్రకారును ఫిదా చేస్తున్నాయి.బాలయ్య అఖండ సినిమాతో టాలీవుడ్ లో ఫుల్ క్రేజ్ దక్కించుకుంది ప్రగ్య. ఈ సినిమా తర్వాత మళ్ళీ అఖండ 2 లో కూడా బంపర్ ఆఫర్ కొట్టేసింది.సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది ఈ బ్యూటీ. తరచూ ఇన్ స్టాగ్రామ్ లో గ్లామరస్ ఫొటో షూట్లు షేర్ చేస్తూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తుంది.తాజాగా బ్లూ ట్రౌజర్ విత్ స్లీవ్ లెస్ టాప్ లో ప్రగ్య ఫోజులు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఈ ఫొటోలను ప్రగ్య ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన క్షణాల్లోనే వేలల్లో లైక్స్, వందల్లో కామెంట్స్ వచ్చాయి. నెటిజన్లు స్టన్నింగ్, సూపర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.తెలుగుతో పాటు హిందీలోనూ పలు సినిమాలతో అలరించింది ప్రగ్య.తెలుగులో కంచె, జయ జానకి నాయక, అఖండ, డాకు మహారాజ్ సినిమాలు ప్రగ్యకు మంచి పేరు తెచ్చాయి. సినిమాలతో పాటు కమర్షియల్ యాడ్స్, బ్రాండ్ ప్రమోషన్స్ కూడా చేస్తుంటుంది ప్రగ్య.

## గత ప్రభుత్వ నిర్ణయం వల్లే
# మాతాశిశు ఆసుపత్రికి ఈ దుస్థితి
### పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
గత టీఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్లనే మాతా శిశు ఆసుపత్రికి ఈ దుస్థితి ఏర్పడిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ అన్నారు. మంచిర్యాల పర్యటనలో భాగంగా పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిని కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు ఆసుపత్రిని ఖాళీ చేయడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయా ల వల్లనే ఈ దుస్థితి నెలకొందని విమర్శించారు. పక్కనే గోదావరి వరద పోటెత్తడంతో ప్రతి సంవత్సరం ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. 20 కోట్లతో నిర్మించిన ఆసుపత్రి ఇప్పుడు పనికి రాకుండా పోయిందన్నారు. ఆసుపత్రికి వస్తున్న గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇంత పెద్ద ఆసుపత్రి కోట్లు వెచ్చించి నిర్మాణం చేసేటప్పుడు సరైన స్థలం చూపెట్టకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. కాళేశ్వరం పనికి రాకుండా పోయిందని లక్షల కోట్ల నిధులను కమిషన్ల పేరుతో గత ప్రభుత్వంలోని నాయకులు ఇష్టానుసారంగా నిర్మా ణాలు చేపట్టారన్నారు. నాణ్యత లోపాలు పక్కనపెట్టి ఎక్కడ ని ర్మించాలన్న సోయికూడ లేకుండా పోయిందన్నారు. ఈ దుస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎత్తినప్పుడల్లా కింద ఉన్న మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టుల కారణంగా మునిగిపోవడం జరుగుతుందన్నారు. కాళే శ్వరం నిర్మించినప్పటి నుంచి మంచిర్యాల చాలా ప్రాంతాల్లో ముంపునకు గురవుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఒ క్క నీటి చుక్కనీరు కూడ పంట పొలాలకు అందించలేదని వి మర్శించారు. ఆయనతో పాటు నాయకులు కేవి ప్రతాప్, అధికా రులు పాల్గొన్నారు.





## పాలజ్ కర్ర వినాయకుడి
# ఆలయం జలమయం

**కుభీర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ సరిహద్దులని మహారాష్ట్ర నాందేడ్ జిల్లా భ్రోకర్ తాలూకాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలజ్ కర్ర వినాయకుడి ఆలయం గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో జలమయమైంది. పక్కనే ఎలా వాగు పొంగిపొర్లడంతో ప్రధాన రహదారిలోని హై లెవెల్ వంతెనకు అనుకొని వరద నీరు ప్రవహిస్తుంది. ఈ కారణంగా ఆలయంలో చేరిన వరద నీరు బయటకు వెళ్లకపోవడంతో ఆలయం పరిసరాలన్నీ వరదనీటిలో మునిగిపోయాయి. ఆలయ ప్రధాన ద్వారం వరకు చేరిన వరద నీరు సాంస్కృతిక కళా మండపం, అన్నదాన మండపం, క్యూలైన్లలో వరద నీరు చేరింది. ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం వెలిసిన పలు వ్యాపార స్టాళ్లలో వరద నీరు చొరబడింది. పాల చుట్టుపక్కల గ్రామాలకు సైతం మధ్యాహ్నం వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం వరద ఉధృతి తగ్గడంతో ఉదయం 11 నుండి యధావిధిగా వాహనాలు నడుస్తున్నాయి.

# ‘స్థానిక’ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



**నిర్మల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లలో పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరందు మంద అన్నారు. శుక్రవారం సాయంత్రం పలు జిల్లాల అదనపు కలెక్టర్లతో ఆయన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రణాళిక పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుకోవాలని తెలిపారు. ఇక్కడ కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనం తరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, అధికారులంతా స్థానిక సంస్థల ఎన్నికల పకడ్బందీ ప్రణాళికలను రూపొందించాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన సామాగ్రి మొత్తం సరిపడినంత సమకూర్చుకోవాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలను నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

# న్యాయవ్యవస్థలో బీసీలకు అవకాశం కల్పించాలి



**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
న్యాయవ్యవస్థలో బీసీలకు జనాభా ప్రతిపాదికన అవకాశాలు కల్పించాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజ్‌కు శుక్ర వారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉంటే న్యాయవ్యవస్థలో బీసీలు కేవలం రెండు శాతం మాత్రమే ఉన్నారని, ఇది కాదా బీసీలపై వివక్ష అని ప్రశ్నించారు. 2018 నుంచి వివిధ హైకోర్టులలో 604 మందిని న్యాయమూర్తులుగా నియమిస్తే అందులో 458 మంది అగ్ర కులాల వారే ఉన్నారని, బీసీలు కేవలం 72 మంది మాత్రమేనని, బీసీల జనాభా ప్రతిపాదికన 300 మంది న్యాయమూర్తులుగా ఉండవలసిన స్థానంలో కేవలం రెండు శాతం మాత్రమే అంటే ఇది అన్యాయం కాదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయాలతో పాటు న్యాయవ్యవస్థలో మా జనాభా ప్రతిపాదికన అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికి ప్రజాస్వామ్య బద్ధంగా మాకు రావలసిన వాట ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. న్యాయవ్యవస్థలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసి బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వెంకన్న, శాఖపూరి భీమ్సేన్, అశోక్, అంజయ్య, బిక్షపతి, సతీష్ పాల్గొన్నారు.




# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**నిర్మల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీడబ్ల్యు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీందర్ వెంకయ్య గారి భూమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో సూర్యారావుకు అందజేశారు. పాత్రికేయ విలువల ను ప్రభుత్వం కాపాడాలని దాడులు ఆపాలని పాత్రికేయులకు ఇల్లు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట
# ఏఎన్ఎంల ధర్నా

**నిర్మల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల పరీక్ష ఫలితాలను వెంటనే విడుదల చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పరీక్ష నిర్వహించి 11 నెలలు అయినా ఇప్పటివరకు ఫలితాలు విడుదల చేసుకోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆ సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పరీక్ష రాసి అర్హత సాధించిన పేర్లను ప్రకటించి న్యాయం చేయాలని వారు తెలిపారు.



# తపాలా బీమా, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై అవగాహన



**కుభీర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
భారతీయ తపాలా జీవిత బీమా అనేది ఇండియా పోస్ట్ అందించే వివిధ రకాల జీవిత బీమా పథకాలకు సంబంధించినదని ఇది భారతీయ పౌరులకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు దోహద పడుతుందని కుభీర్ పోస్ట్ ఆఫీస్ సీనియర్ బీపీఎం పుప్పాల రాజేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అసిస్టెంట్ బీపీఎం బీ.నవీన్ తో కలిసి నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పార్డి (కే) గ్రామంలో గ్రామస్తులకు భారతీయ పోస్టల్ బీమా పథకాలపై అవగాహన కల్పించారు. రోజువారితో పాటు క్వార్టర్లీ, ఆఫ్ ఇయర్లీ, ఇయర్లీ ప్రీమియం చెల్లించు కోవచ్చన్నారు. ఆ పేర్లు ఇయర్లీ ఈ పథకాలు గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం రూపొందించబడ్డాయి. వీటికి పెట్టుబడితో పాటు బీమా యొక్క ద్వంద్వ ప్రయోజనాలను అందిస్తాయి. ఈ పథకాలు పాలసీదారులకు జీవిత బీమాతో పాటు, మనీ-బ్యాక్, ఎండోమెంట్, మరియు మొత్తం జీవిత బీమా వంటి ప్రయోజనాలను అందిస్తాయి. ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులు 1. సుకన్య సమృద్ధి యోజన, 2. గ్రామీణ తపాలా బీమా, 3. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో పాటు రికరింగ్ డిపాజిట్, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, కిసాన్ వికాస పత్రం పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.




## మంత్రి వివేక్, ఎమ్మెల్యే వినోద్‌కు ఎదురు దెబ్బ



- గుర్తింపు సంఘం ఎన్నికల్లో సత్యపాల్ రావు విజయం..
- పోలీసు బందోబస్తు మధ్య దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎన్నికలు
- 257 మంది కార్మికులు200 మంది పోలీసులు
- ఆసక్తికరంగా ఓరియంట్ కంపెనీ ఎన్నికలు
- ఓరియంట్ ఎన్నికలను పరిశీలించిన డీసీపీ

**కాసిపేట, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో మంత్రి గడ్డం వివేక్, ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు ఎదురు దెబ్బ తగిలింది. శుక్రవారం జరిగిన ఈ ఎన్నికల్లో 33 ఓట్ల మెజార్టీతో కొక్కిరాల సత్యపాల్ రావు ఘన విజయం సాధించారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ కొనసాగింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. కంపెనీలో మొత్తం 266 మంది కార్మికులు ఉండగా 256 మంది నేరుగా, 9 ఓట్లు సీల్డ్ కవర్ ఓటింగ్ ద్వారా ఓట్లు వేశారు. అనంతరం సాయంత్రం తరువాత జరిగిన ఓట్లను లెక్కించారు. దీనిలో 9 ఓట్లు సీల్డ్ కవర్ ఓట్లు కావడంతో వాటిని లెక్కించలేదు. పోలైన 256 ఓట్లను లెక్కించారు. దీనిలో కొక్కిరాల సత్యపాల్ రావుకు 141 ఓట్లు , ప్రత్యర్థి అభ్యర్థి పూస్కూరి విక్రంరావు కు 108 ఓట్లు వచ్చాయి. మరో అభ్యర్థి తట్ర భీంరావుకు 6 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లని ఓటుగా నమోదైంది. 33 ఓట్ల మెజార్టీతో కొక్కిరాల సత్యపాల్ రావు ఘన విజయం సాధించారు. ఎన్నికల అనంతరం దేవాపూర్‌లో సత్యపాల్ రావు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. సిమెంట్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో గడ్డం బ్రదర్స్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు నిలబెట్టిన అభ్యర్థి పూస్కూరి విక్రం రావుపై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు సోదరుడు కొక్కిరాల సత్య పాల్ రావు గెలుపొందారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్వయంగా తిరగడంతో పాటు మంత్రి తన బలగాన్ని మొత్తం దించినా అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు.





# పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సన్మానం



**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
సమాజంలో ఉపాధ్యాయులు,ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైనదని తమ వృత్తిని బాధ్యతగా నిర్వర్తిస్తూ మరింత ఉన్నతంగా ఎదగాలని మాదిగ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెల ఆడేల్లు. అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్సీ స్టడీ సర్కిల్ లో మాదిగ జాగృతి సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన సామెర్ల నర్సయ్య, నగేష్, అన్నెల మోహన్, శివన్న , కొత్తురీ రమేష్ లను సంఘం సభ్యులు శాలువ,జ్ఞాపికతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో నిబంధనలు పాటిస్తూ సమాజం మేలు కోసం అంకిత భావంతో పనిచేయాలని,మనం చేసే పనికి తప్పక గుర్తింపు లభిస్తుందని చెప్పారు.అణగారిన వర్గాల ,అట్టడుగు కులాలు,అగ్రకుల పేదలు చదివే పాఠశాలలో మీ సేవలు అందించి,మార్గదర్శకులుగా నిలవాలని పేర్కొన్నారు.. మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలే, డా.బాబా సాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ, సాహుమహారాజ్‌ల స్ఫూర్తిగా సాగాలని కోరారు. అన్ని రంగాలలో సామాజికంగా అందరూ ముందుండాలని, సంఘ బలోపేతానికి సంఘటితంగా ముందుకు నడవాలని కోరారు. విద్యార్థులకు సమాజానికి తండ్రి పాత్ర పోషించాల్సిన బాధ్యత ఉద్యోగుల మీద ఉందని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గట్టయ్య, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, రిటైర్డ్ టీచర్ రాజేశుడు ఎంజెఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ నాతరి రమేష్, జిల్లా బాధ్యులు, ఉద్యోగులు పెంటపర్తి ఉషన్న, చంటి, గంగన్న, కత్తి శ్రీధర్ బాబు, రామగిరి అశ్విని బొర్రా నగేష్, బట్టు గణేష్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వరద నష్టాలపై నివేదికలు సమర్పించాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా కలిగిన నష్టాలపై పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై, ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంచాయతీ రాజ్, రోడ్డు భవనాల శాఖల పరిధిలోని రహదారులు, వరదనీటి తాకిడికి కోతకు గురైన కల్వర్టులు తెగిపోయినందున వాటి నష్టాల నివేదికలను అందించాలని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల కాలువలు గండ్లు పడ్డాయని, భారీ వర్షాల వల్ల ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో 15 వేల ఎకరాలలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. విద్యుత్‌శాఖ పరిధిలో స్తంభాలు పడిపోవడం, తీగలు తెగి పోవడం, ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవడం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చనిపోయిన పశువులు, మేకలు, గొర్రెల ఫోటోలతో కూడిన వివరాలను వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ఇతర శాఖలలో జరిగిన నష్టాలను నివేదిక రూపంలో అందించినట్లయితే బాధితులకు పరిహారం అందించేందుకు నిధులు మంజూరు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను చెల్లించాలి

**జాతీయ బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్**



**మంచిర్యాల, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ జాతీయ బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారనీ, ప్రైవేటు కళాశాలలో విద్యార్థులు రావాలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ కళాశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చుతున్నారన్నారు. పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థుల సర్టిఫికెట్స్‌లని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురి చేస్తున్నారనీ, విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్ షిప్ బకాయిలు ఇవ్వకుండా ఎన్నికలకు పోతున్నారని దుయ్యబట్టారు. ఇకనైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా రోజులు గడుపుతున్నారని, హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్, అదనాన్, శ్రీకర్, శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలు చెల్లించాలి


**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
గ్రామపంచాయతీలో పని చేస్తు న్న కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యోగేశ్వర్ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవా రం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడారు. పోరాటాలు చేస్తే తప్ప వేతనాలు వచ్చే పరిస్థితి లేదని మూడు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో 51ను సవరించాలని కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శిగా నియమించాలని అరులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పంట పొలాలను పరిశీలించిన ఎంపీ

**జైపూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కురిసిన వర్షాలకు, ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన వరదల వల్ల గోదావరి పరివాహ ప్రాంతాలలో జలమయమైన పంట పొలాలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. మండలంలోని కిష్టాపూర్, వేలాల గ్రామాల్లో వరద నీటి కారణంగా ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించి, నీట మునిగిన పంటల వివరాలు, సంబంధిత రైతుల వివరాలతో పూర్తి స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదికలో అరులైన రైతుల వివరాలు మాత్రమే ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పంట నష్టం పరిశీలించిన ఎమ్మెల్యే

**ముథోల్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
బాసర మండలంలోని ఓని, కౌట, సాలపూర్, సవర్గావ్ గ్రామాల్లో ఎమ్మెల్యే పంట నష్టం పరిశీలించారు. ఈ గ్రామాల్లో ఎక్కువ పంట నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి వెంటనే పంట నష్ట పరిహారం చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



# ఆదివాసీ బిడ్డ ఆధ్యాత్మికతలో దిట్ట

- సద్గురు బోధనలు సదా అనుసరణీయం
- నేడు పూలాజీ బాబా జయంతి
- భారీగా తరలిరానున్న బాబా భక్తులు
- ముస్తాబైన శ్రీసిద్ధేశ్వర సంస్థాన్

**జైనూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
తన హితబోధతో ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సద్గురు పూలాజీ బాబా. మహారాష్ట్రలోని పర్భని జిల్లా, నాగనాథ్ జెండా తాలుకాలోని బయాగ్రావు గ్రామంలో 30 ఆగస్టు 1925లో ఆంద్ తెగలోని నిరుపేద వ్యవ సాయ కుటుంబానికి చెందిన ధోండి ఇంగ్లే – పుం జాబాయి పుణ్య దంపతులకు బాబా జన్మించారు. తల్లి పుంజాబాయి గొప్ప శివభక్తురాలు, భజన, సత్సంగ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. చిన్న వయ స్సులోనే పూలాజీబాబా తండ్రి కరువు కాటకాల నుంచి తప్పించుకుని బతుకుదెరువు కోసం కుము రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నాపూర్ ఆంద్ గూడ గ్రామానికి 1947లో శాశ్వ తంగా వలస వచ్చారు. వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించారు. తల్లి పుంజాబాయి, గురువు గణపతి వాడ్గురే బోధనలతో ప్రభావితమైన పం చాగ్ని యోగా సాధనతో పాటు వేదాలు, ఉపనిషత్తు లు ఆధ్యాత్మిక గ్రంథాలను చదివి పూలాజీ బాబా పరమయోగిగా మారారు.

## బాబా తత్వమిదే..

'అనంత విశ్వంలో మనమున్నాం. మనలో విశ్వం దాగి ఉంది. పంచభూతాల నిలయం మానవ దేహం. ఈ దేహమే దేవాలయం. శరీరంలోని కుండలి, శక్తిని ఉత్తేజితం చేయడంతో భక్త సాక్షాత్కారం లభించి ప్రశాంత జీవితం పొందగలరు' అని ఆయన బోధించారు. జీవుడే దేవుడు అంటూ భక్తుల మానసిక వికాసానికి జీవితాంతం కృషి చేసి గురుపీఠం గౌరవాన్ని పెంచిన పరమ యోగి శ్రీసిద్ధి యోగా పీఠం, సిద్ధేశ్వర సంస్థను నెలకొల్పారు.

## ఆత్మ విశ్వాసాన్ని నింపిన బోధనలు...

బాబా బోధనలు ఎందరిలోనో ఆత్మ విశ్వాసాన్ని నింపాయి. అనేక మంది జీవితాలు ఆదర్శమయ్యాయి. బాబాను విమర్శించే వారు అతడి పాదక్రాంతులయ్యారు. బాబా భక్తులు నేటికీ అతడు చూపిన మార్గంలో జీవిస్తూ ఆయా గ్రామాల్లో ధ్యాన కేంద్రాలు నెలకొల్పారు. మూఢ నమ్మ కాలకు స్వస్తి పలికి సత్ప్రవర్తనను అలవర్చుకున్నారు. బాబా హితబోధతో ఎంతోమంది జీవితాలు మారాయి. నేటికీ బాబా చూపిన మార్గంలో భక్తులు మాంసాహారం, మద్యానికి దూరంగా ఉంటూ ఆధ్యాత్మికమార్గంలో నడుస్తున్నారు.



'శరీరంలోని కుండలినీ శక్తిని ఉత్తేజితం చేయాలని, ఇడ పింగళ సుషుమ్నా నాడుల త్రివేణి సంగమమైన భృకుటివద్ద మనసును ఏకీకృతం చేస్తే ఆత్మసాక్షాత్కారం లభిస్తుంద'న్నది సంత్ శ్రీ పూలాజీ బాబా బోధన. దానిద్వారా భగవత్ సాక్షాత్కారం లభించి ప్రశాంత జీవితం పొందగలరని ఆయన ఉద్బోధించారు. కులమతాలకు అతీతంగా మానవత్వం, ధర్మాచరణల ద్వారానే మనుషుల్లో భగవంతుడిని చూడవచ్చునని అన్నారు. కోటీశ్వరులు మొదలు కటిక దరిద్రుల వరకు అనేకులు పూలాజీ బాబా బోధనలతో తమ జీవితాలను మార్చుకొన్నారు. చెడు అలవాట్లు వదిలారు. మధు మాంసాల వినియోగం పూర్తిగా మానివేశారు. ఆచార సంప్రదాయాలలో కొన్ని సందర్భాల్లో కులపెద్దల నిరసనలు ఎదుర్కొన్నారుకూడా. అయినా, ఆయన చలించలేదు. పూలాజీ బోధనలు ఎందరిలోనో ఆత్మవిశ్వాసం నింపాయి. విమర్శించిన వాళ్ళే వారి పాదాక్రాంతులయ్యారు. ఆయన భక్తులెందరో నేటికీ సన్మార్గంలో జీవిస్తూ సమాజానికి ఆదర్శమవుతున్నారు. 'పరమయోగి పరమహంస'గా ప్రసిద్ధి కెక్కిన వారి మాటలు నిజమయ్యేవనీ అంటారు. 2018 డిసెంబర్ 25న తనువు చాలించేదాక నిరాడంబరంగానే జీవిస్తూ, దర్పానికి, డాంబికానికి లొంగలేదు. పేదల్లో మూఢ నమ్మకాలకు చరమగీతం పాడి సత్ప్రవర్తనను పెంచి, వందలాది ధ్యానకేంద్రాల్లో లక్షలాది హృదయ మందిరాల్లో తరతరాలకు తరగని వెలుగుగా, వేల్పుగా సుస్థిరస్థానం సంపాదించుకొన్నారు.



'అనంత విశ్వంలో మనమున్నాం. మనలోనూ విశ్వం దాగి ఉంది. పంచభూతాల నిలయం మానవ దేహం. అదే ఈశ్వర తత్త్వం. ఈ దేహమే దేవాలయం, జీవుడే దేవుడు!' అంటూ భక్తుల మానసిక వికాసానికి జీవితాంతం కృషి చేసి, గురుపీఠం గౌరవాన్ని పెంచిన పరమయోగి సంత్ శ్రీ పూలాజీ బాబా. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉట్నూరుకు 30 కి.మీ. దూరంలోని పాట్నాపూర్‌లో 'శ్రీ సిద్ధి యోగపీఠం శ్రీసిద్ధేశ్వర సంస్థానం' నెలకొల్పారు. 500కు పైగా ధ్యాన కేంద్రాల స్థాపనకు మూల పురుషుడాయన.

## 12 ఏళ్లు తపస్సు చేసి..

**మల్లంగి తపోభూమిలో 12 ఏళ్లు బాబా తప స్సు చేశారు. మల్లంగి అరణ్య ప్రదేశం దట్ట మైన వృక్షాల నడుమ ఓ నది తీర ప్రాంతం లో అల్లనేరేడు వృక్షం కింద తపస్సు చేసేవా రు. ఈ క్షేత్రం నేడు సిద్దేశ్వర సంస్థాన్ మల్లం గిగా పిలువబడుతోంది. బాబా ఇక్కడే ధ్యానధారణ చేసేవారు. పూలాజీ బాబాకు 1965-66లో ఆత్మసాక్షాత్కారం అయింది.**

వేడుకలకు ఇతర రాష్ట్రాల నుంచి.. జైనూర్ మండలంలోని పట్నాపూర్ శనివారం నిర్వహించనున్న పూలాజీ బాబా జయంతి వేడుకలకు తెలంగాణతోపాటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు సిద్దేశ్వర సంస్థాన్ కు తరలిరానున్నారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, కిన్వట్ ఎమ్మెల్యే భీంరావు కేరామ్ హాజరుకానున్నారు.



# మొక్కజొన్నతో ఆరోగ్య ప్రయోజనాలు..



శరీరాన్ని వెచ్చగా, శక్తితో నింపే వాటిల్లో మొక్కజొన్న ఒకటి. మొక్కజొన్న ఆరోగ్యానికి గొప్ప ఎంపికగా నిరూపించబడుతుంది. ఇది రుచిలో రుచికరమైనది మాత్రమే కాదు.. అనేక విధాలుగా ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆయుర్వేదం నుంచి ఆధునిక వైద్యం వరకు.. మొక్కజొన్నను పూర్తి ఆహారంగా చెబుతున్నారు. మొక్కజొన్నలో విటమిన్లు ఎ, బికాంప్లెక్స్, సి, ఇ వంటి పోషకాలు అలాగే జింక్, ఐరన్, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇందులోకేలరీలు, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వెచ్చగా, చురుగ్గా ఉంచుతుంది. మొక్కజొన్న తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కొన్ని విషయాలు ఈ ఆర్టికల్‌లో తెలుసుకుందాం.

**మొక్కజొన్న తింటే కలిగే ప్రయోజనాలు:**
మొక్కజొన్నలో ఉండే కార్బోహైడ్రేట్లు, ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శరీరానికి ఎక్కువ కాలం శక్తిని అందిస్తాయి. చలి రోజుల్లో శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. జలుబు, వైరల్ వ్యాధులను నివారించడానికి బలమైన రోగనిరోధక శక్తి చాలా అవసరం. మొక్కజొన్నలో ఉండే విటమిన్ సి, ఎ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరానికి వ్యాధులతోపోరాడే సామర్థ్యాన్ని అందిస్తాయి. మొక్కజొన్నలో ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. నేటి కాలంలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అటువంటి సమయంలో మొక్కజొన్న ప్ర సమస్యలు తరచుగా వస్తాయి. మొక్కజొన్నలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపడి మలబద్ధకంసమస్యలనుంచి ఉపశమనం కలిగిస్తుంది. మొక్కజొన్న బరువు పెరగకుండా నిరోధిస్తుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది అనారోగ్యకరమైన స్నాక్స్ తినాలనే కోరికను తగ్గిస్తుంది. మొక్కజొన్న పిండితో తయారు చేసిన రోటీ ప్రసిద్ధ వంటకం. దీన్ని ఆవాలు, దేశీ నెయ్యితో తింటే రుచి, పోషకాలు రెండూ లభిస్తాయి. ఉడికించిన మొక్కజొన్నఆరోగ్యకరమైన చిరుతిండి. దీనికి నిమ్మకాయ, ఉప్పు, సుగంధ ద్రవ్యాలు జోడించడం ద్వారా దీన్ని మరింత రుచి పెరుగుతుంది. మొక్కజొన్న సూప్ ఒక గొప్ప ఎంపిక. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. పాన్ లేదా బొగ్గుపై కాల్చిన మొక్కజొన్న తినడం వల్ల శరీరానికి తక్షణ వెచ్చదనం లభిస్తుంది. ఇది ఆరోగ్యకరమైన, తక్కువ కేలరీల చిరుతిండని నిపుణులు చెబు

# తిప్పతీగ జ్యూస్ తాగితే అనేక వ్యాధులకు చెక్



తిప్పతీగ రసం తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో అమృతంతో సమానమైనదిగా పరిగణించబడే తిప్పతీగ, అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడే అటువంటి మూలికా ఔషధాలలో ఒకటి. జలుబు, ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి శరీర రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఆయుర్వేదంలో అమృతంతో సమానమైనదిగా పరిగణించబడే తిప్పతీగ, అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడే మూలికా ఔషధం. ప్రతిరోజూ తిప్పతీగ రసం తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా.. అనేక ఇతర వ్యాధుల నుంచి కూడా రక్షణ లభిస్తుంది. తిప్పతీగ రసం ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందో ఈ ఆర్టికల్‌లోకొన్ని విషయాలు తెలుసుకుందాం.

**తిప్పతీగ రసం తాగడం వల్ల ప్రయోజనాలు:**
గిలోయ్ రసంలో విటమిన్ సి, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. వైరస్‌లు, బ్యాక్టీరియాను నివారించడానికి.. బలమైన రోగనిరోధక శక్తిని కలిగి ఉండటం ముఖ్యం. గిలోయ్ దీనికి సహజ సహాయం. గిలోయ్‌లో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి జలుబు, దగ్గు వంటి సమస్యలను దూరంగా ఉంచడంలోసహాయపడతాయి. ప్రతి ఉదయం గిలోయ్ రసం తాగడం వల్ల జలుబు, దగ్గు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కాబట్టి ఎటువంటి చింత లేకుండా దీనిని ఆస్వాదించవచ్చు. కీళ్ల నొప్పులు, వాపులు పెరుగుతాయి. ముఖ్యంగా ఇప్పటికే ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వారిలో ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలు కూడా సర్వసాధారణం. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలంగా ఉంటుంది. ఇది గ్యాస్, అజీర్ణం, అసిడిటీ వంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. తిప్పతీగ రసం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది. తిప్పతీగ వినియోగం ఇన్సులిన్ స్రావాన్ని సమతుల్యం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. తిప్పతీగ రసం మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. దీనికి మానసిక ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతతను అందించే లక్షణాలు ఉన్నాయి. తిప్పతీగను క్రమం తప్ప



# ఖాళీ కడుపుతో క్యారెట్లు తింటే ఏమవుతు

క్యారెట్లలో ఉండే బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలోసహాయపడుతుంది. ఉదయం ఏదైనా తప్పుగా తింటే.. ఆ రోజంతా చెడిపోతుంది. కాబట్టి పోషకాలు అధికంగా ఉండే వాటిని తినాలి. క్యారెట్ అటువంటి ఆరోగ్యకరమైన ఎంపికల లో ఒకటి. ఇది ఉదయం ఖాళీ కడుపుతో తింటే అనేక ప్రయోజనాలను ఇస్తుంది. క్యారెట్లలో ఉండే బీటాకెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఇది కంటిశుక్లం, ఇతర కంటి వ్యాధులను నివారించడంలో కూడా సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. క్యారెట్ల ప్రయోజనాల గురించి ఈ ఆర్టికల్‌లోకొన్ని విషయాలు తెలుసుకుందాం.

**క్యారెట్లు తినడం వల్ల ప్రయోజనాలు:**
క్యారెట్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. క్యారెట్లలో విటమిన్ సి ఉంటుంది. చేస్తుంది, వ్యాధుల నుంచి ర ట్లలో కేలరీలు తక్కువగా, ఫైబ కడుపు నిండుగా ఉంచుతుంది ఆహారం తినాలనే కోరికను బరువు తగ్గిస్తుంది. క్యారెట్లలో డెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని ప్ర ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇ మచ్చలను తగ్గిస్తుంది. రోజ గా ప్రారంభించాలనుకుంటే ఖాళీ కడుపుతో క్యారెట్లు ఎంపిక.

**ఆహారంలో క్యారెట్లు:**
క్యారెట్ రసం, దీన్ని సలాడ్ క్యారెట్ సూప్, క్యారెట్ కు రెట్‌తో చేసిన స్వీట్, క్యారెట్ రైతా, ఆహారంలో క్యారెట్లను వల్ల ఆరోగ్యం మెరుగుపడట చర్మం, జుట్టు, కంటి మంచి స్థితిలో ఉంటుంద చెబుతున్నారు.

# కొట్నాక్ భీంరావు సేవలు చిరస్మరణీయం



**ఇంద్రవెల్లి, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన మహానేత, మాజీ మంత్రి కొట్నాక్ భీంరావు అని తుడుం దెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు పేర్కొన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలంలోని అమర వీరుల స్తూపం వద్ద గల భవనంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొట్నాక్ భీంరావు 23వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు కోట్ నాక్ భీంరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం తుడుం దెబ్బ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు మాట్లాడుతూ.. కొట్నాక్ భీంరావు మంత్రి హోదాలో ఉన్నప్పుడు గిరిజనుల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా కోశాధికారి కొట్నాక్ భారీకరావు,రగల్ జెండా అమర వీరుల ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు తొడసం నాగోరావు, నర్సాపూర్ (బి) గ్రామ పటేల్ మడవి జ్యోతిరావు, సుర్పం మంతు పటేల్, మడవి సైను, అలికోరి గ్రామ పటేల్ సేడ్మకి గంగారాం, ఆదివాసి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందారం పాఠశాలలో ఘనంగా
# జాతీయ క్రీడా దినోత్సవం

**ఇందారం, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మేజర్ ధ్యాన్ చంద్ జీవితాన్ని విద్యార్థులకు పరిచయం చేసారు. జాతీయ క్రీడైన హాకీ లో ఆయన అత్యున్నత స్థాయి క్రీడాకారుడుగా ఎదిగిన తీరును వివరించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసం తో పాటు ఐక్యతను చాటుతాయని వివరించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచి నచ్చిన క్రీడలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి. ఎన్.పద్మతో పాటుగా ఉపాధ్యాయులు కె.రమాదేవి, కె .రమేష్ బాబు, ఏం విజయలక్ష్మి, ఎం సత్తిరెడ్డి, డి. సహదేవ్, జి. సంధ్యారాణి, పి. మంజుల, గోపగాని రవీందర్, కె.కనకయ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.

# పొన్కల్ జామ మస్జీద్ నిర్మాణానికి ఇసుక కోసం నిరసన కేసును కొట్టేసిన కోర్టు

**ఖానాపూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
పొన్కల్ జామ మస్జీద్‌కు ఇసుక కోసం ఎమ్మార్వో కార్యాలయంలో నిరసన ప్రదర్శన చేసిన వ్యక్తులపై నమోదైన కేసును శుక్రవారం ఖానాపూర్ జె ఎఫ్ సి ఎం కోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం మస్జిద్ కోసం ఇసుకకు అనుమతులు ఇచ్చి కలెక్టర్ ప్రొసీడింగ్ ఉన్నప్పటికీ మండల అధికారులు రాజకీయ ప్రోద్బలంతో అడ్డుకున్నారని తెలిపారు. ఆ సమయంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం ఆధ్వర్యంలో పొన్కల్ మస్జీద్ అధ్యక్షులు సయ్యద్ ఆజం, ముస్లిం కౌన్సిలర్లు అమనుల్లా ఖాన్ షబ్బీర్ పాష జామ మస్జీద్ ఖానాపూర్ అధ్యక్షులు జహీర్ అహ్మద్ లు ఇదేమిటని అప్పటి అధికారులని శాంతియుతంగా ప్రశ్నించినందుకు వారి పై అక్రమ కేసును బనాయించారన్నారు. కోర్టులో ప్రముఖ న్యాయవాది అసిఫ్ అలీ కేసును వాదించారు. వాదనలు విన్న కోర్టు కేసును కొట్టివేసింది. ఈ కేసులో ఉన్న రాజురా సత్యం కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా తమ కోసం నిలబడి సహకరించి అక్రమ కేసులో నాలుగు సంవత్సరాలుగా తిరిగినందుకు మైనార్టీ వర్గాలు కృతజ్ఞతలు తెలిపాయి.



# ఓరియంట్‌లో ఉత్కంఠకు తెర!
## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
## సత్యపాల్ రావును వరించిన విజయం - పీఎస్ఆర్ హవా



**కాసిపేట, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
ఎంతో ఉత్కంఠ రేపిన కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలకు శుక్రవారం తెరపడింది. 9 మంది ట్రైనీ కార్మికుల ను రెగ్యులర్ గా గుర్తించి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలనే అభ్యంతరాల మధ్య వాయిదా పడుతూ వచ్చిన ఈ ఎన్నికలను ఈనెల 29న జరపాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో శుక్రవారం కార్మిక శాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో పోటీలో నిలిచిన ఇద్దరు అభ్యర్థుల మధ్య రాజకీయ వర్గ పోరు నెలకొనడంతో ఎవరు గెలుస్తారనే విషయంలో కార్మికుల్లో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (తరాజు గుర్తు) నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి కొక్కిరాల సత్యపాల్ రావు కు మద్దతుగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంపాట్ల్యూంట్ వర్కర్స్ యూనియన్ (పెద్దపులి గుర్తు) నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి పుస్కూరి విక్రమ్ రావు కు మద్దతుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ,బెల్లంపల్లి, ఖానాపూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వెడమ బొజ్జు లు మద్దతుగా ప్రచారం చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య ఆధిపత్య పోరు స్పష్టంగా తేలిపోయింది. అభ్యర్థుల పోరు లో కాంగ్రెస్ సొంత పార్టీ నేతల మధ్య ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. కంపెనీలో257 మంది రెగ్యులర్, 9 మంది ట్రైనీ కార్మికులతో కలిసి 266 ఓట్లు ఉండగా 9 మంది ట్రైనీ కార్మికులు సీల్డ్ కవర్ విధానంలో ఓటింగ్ కు అనుమతిచ్చారు. పోటీలో పెద్దపులి గుర్తు అభ్యర్థి పుష్కూరి విక్రమ్ రావు 108 ఓట్లు పొందగా, తరాజు గుర్తు అభ్యర్థి కొక్కిరాల సత్యపాల్ రావు 141 ఓట్లను పొంది 33 ఓట్ల ఆదిత్యంతో గెలుపొందారు. దీంతో సొంత ఇలాకా లో మంచిర్యాల ఎమ్మెల్యే పిఎస్ఆర్ హవా కొనసాగించగా, గడ్డం ఫ్యామిలీ, ఎమ్మెల్యే వెడమ బొజ్జు ఆశలపై కార్మికులు నీళ్లు చల్లారు.



## లంబాడీలను, బంజారాలను
# ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలి
## సుప్రీం కోర్టులో పిటిషన్ ధాఖలు చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎంపీ



**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
లంబాడీలను, బంజారాలను ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ, కాంగ్రెస్ నాయకుడు సోయం బాపురావులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. 1976కు ముందు లంబాడీలు, బంజారాలు, సుగా లీలు బీసీల జాబితాలో ఉన్నారని పిటిషన్‌లో దాఖలు చేశారు. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు వేరే రాష్ట్రాల నుండి వచ్చి మా హక్కులను దోచుకుంటున్నారని, తెల్లం వెంకట్రా వు, సోయం బాపురావు పేర్కొన్నారు. 1976కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగా ణ జిల్లాలలో వీరిని ఎస్టీలుగా పరిగణించలేదని, వేరే రాష్ట్రల నుండి వచ్చి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషన్‌లో దాఖలు చేశామన్నారు. దీనిపై పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు నోటీసులు ఇచ్చి, ఆదేశాలు జారీ చేసిందన్నారు.

# బెజ్జూర్ మాజీ సీఈఓ, కార్యదర్శి అక్రమాలపై చర్యలు

**బెజ్జూర్, ఆగస్టు 29 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ పీఏసీఎస్ మాజీ సీఈవో జక్కుల వెంకటేశ్వర్ గౌడ్, కార్యదర్శి పడ్డా సంజీవ్ అక్రమాలపై చర్యలు తీసుకుంటు న్నట్లు చైర్మన్ ఓం ప్రకాష్ తెలిపారు. శుక్రవారం బెజ్జూర్ పీఏసీఎస్ కార్యాలయంలో పాలగవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బెజ్జూర్ మాజీ సీఈఓ వెంకటేశ్వర్ గౌడ్, కార్యదర్శి సంజీ వులకు చర్యలు తీసుకునేందుకు మరో 21 రోజులు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఈ నెల 12న కొమురం భీం జిల్లా డీసీఓ బిక్కు నాయక్ ఆదేశాల మేరకు, బెజ్జూర్ సహకార సంఘం మాజీ సీఈవో గౌడ్, కార్యదర్శి సంజీవులపై అక్రమాలపై విచారణ జరిపి, నిధులు రికవరికి ఆదేశాలు జారీ చేయాలని, క్రిమినల్ చర్యలు నమోదు చేయాలని సిఫార సిఫారసు చేసినట్లు తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY